## స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకు **ది.29-11-2025** శనివారం సాయంత్రం గం.04-00 లకు విజయవాడ నగరపాలక సంస్థ మెయిన్ ఆఫీసు నందు గల కొత్త బిల్డింగ్ మీటింగు హాలు నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కావలసినదిగా కోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము,
విజయవాడ, తేది: 27-11-2025.

సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/215- ది.23-10-2025 గురువారం జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట గురించి.

2/216- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-1 ఏరియాలోని ఈ క్రింది తెలిపిన కాంప్లెక్స్ ల నందలి షాపుల 3 సంవత్సరముల లీజుకాలము పూర్తి అయినందున మరియు సదరు షాపుల యొక్క లీజుకాలము 25 సంవత్సరములు లోపు వున్నందున, సదరు కాంప్లెక్స్ ల నందలి ఈ క్రింది తెలిపిన షాపుల లీజులు రెన్యూవల్ చేయవలసియున్నది.

ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.120, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ (J1) డిపార్టుమెంటు, ది.31-03-2011 ప్రకారము, మూడు సంవత్సరముల లీజు కాలపరిమితి నిండిన షాపులకు లీజుదారులు సమీపంలో ఉన్న షాపుల మునుపటి అద్దె లేదా ప్రస్తుత మార్కెట్ విలువ కంటే 33 1/3% ఎక్కువ మొత్తంలో లీజును పునరుద్ధరించడానికి అంగీకరిస్తే, ఏది ఎక్కువ అయితే దానిని అద్దెగా నిర్ణయించవలసినదిగా తెలియజేసియున్నారు.

షాపింగ్ కాంప్లెక్స్ పేరు మరియు రెన్యూవల్ చేయవలసిన షాపుల నంబర్లు ఈ దిగువ పట్టికలో తెలియజేయడమైనది.

| వ. సంఖ్య | కాంప్లెక్స్ నంబరు | కాంప్లెక్స్ పేరు | లీజు రెన్యూవల్ చేయవలసిన షాపు నంబర్లు | లీజు రెన్యూవల్ చేయవలసిన మొత్తము షాపుల సంఖ్య |
|---|---|---|---|---|
| **1** | **2** | **3** | **4** | **5** |
| 1 | 54 | హోల్ సేల్ ఫ్లవర్ మార్కెట్ | 1, 2, 3, 4, 5, 6, 7, 8, 9, 10, 11, 12, 13, 14, 15, 16, 17, 18, 19, 20, 21, 22, 23, 24, 25, 27, 28, 29, 30, 31, 32, 33, 34, 36, 37, 38, 39, 41, 42, 43, 44, 45, 46, 47, 48, 49, 50, 51, 52, 53, 54, 55, 56, 57, 58, 59, 60, 61, 62, 63, 64, 65, 66, 67, 68, 69, 70, 71, 72, 73, 74, 75, 76, 77, 78, 79, 80 & 81 | 78 (2 Spells) |
| 2 | 75 | జక్కంపూడి కమర్షియల్ కాంప్లెక్స్ | 3, 4, 7, 8 & 16 | 5 |

కావున, ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.120, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ (J1) డిపార్టుమెంటు, ది.31-03-2011 ప్రకారము, పై పట్టికలో పేర్కొనబడిన షాపుల యొక్క లీజు ప్రారంభ తేది, ప్రస్తుతపు అద్దె, సదరు అద్దెపై 33 1/3% పెంపుదల చేయగా వచ్చు మొత్తము మరియు ఆయా కాంప్లెక్స్ ల సమీపములో ప్రస్తుతము కొనసాగుచున్న అద్దె రెండింటిలో ఏది ఎక్కువ అయితే ఆ మొత్తము పెంచుటకు ప్రతిపాదించిన వివరములతో కూడిన జాబితాను యిందుతో జతపరచుచూ, ఆయా షాపులకు ఎదురుగా ప్రతిపాదించిన కాలములకు లీజు పొడిగించు విషయమై నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N1-114748/2025 – E.No.100105)

***(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.191, తేది.19-09-2025 నందు వాయిదా వేయడమైనది &***
***స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.195, తేది.23-10-2025 నందు వాయిదా వేయడమైనది)***

3/217- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-3 ఏరియాలోని ఈ క్రింది తెలిపిన కాంప్లెక్స్ ల నందలి షాపుల 3 సంవత్సరముల లీజుకాలము పూర్తి అయినందున మరియు సదరు షాపుల యొక్క లీజుకాలము 25 సంవత్సరములు లోపు వున్నందున, సదరు కాంప్లెక్స్ ల నందలి ఈ క్రింది తెలిపిన షాపుల లీజులు రెన్యూవల్ చేయవలసియున్నది.

ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.120, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ (J1) డిపార్టుమెంటు, ది.31-03-2011 ప్రకారము, మూడు సంవత్సరముల లీజు కాలపరిమితి నిండిన షాపులకు లీజుదారులు సమీపంలో ఉన్న షాపుల మునుపటి అద్దె లేదా ప్రస్తుత మార్కెట్ విలువ కంటే 33 1/3% ఎక్కువ మొత్తంలో లీజును పునరుద్ధరించడానికి అంగీకరిస్తే, ఏది ఎక్కువ అయితే దానిని అద్దెగా నిర్ణయించవలసినదిగా తెలియజేసియున్నారు.

షాపింగ్ కాంప్లెక్స్ పేరు మరియు రెన్యూవల్ చేయవలసిన షాపుల నంబర్లు ఈ దిగువ పట్టికలో తెలియజేయడమైనది.

| వ. సంఖ్య | కాంప్లెక్స్ నంబరు | కాంప్లెక్స్ పేరు | లీజు రెన్యూవల్ చేయవలసిన షాపు నంబర్లు | లీజు రెన్యూవల్ చేయవలసిన మొత్తము షాపుల సంఖ్య |
|---|---|---|---|---|
| **1** | **2** | **3** | **4** | **5** |
| 1 | 38 | బ్రహ్మానందరెడ్డి షాపింగ్ కాంప్లెక్స్ | 1, 2, 3, 8, 10, 12, 16, 17, 20, 21, 22, 23, 24, 33, 34, 38, 39 & 42 | 18 (2 Spells) |
| 2 | 39 | దర్శిపేట వెజిటబుల్ మార్కెట్ కాంప్లెక్స్ | 1, 2, 3, 4, 5, 6, 7, 8, 9, 10, 11, 12, 13, 14, 15 & 16 | 16 (2 Spells) |
| 3 | 42 | ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియం షాపింగ్ కాంప్లెక్స్ | D1, D2, D3, D4, D5, D6, D7, D8, D9 & D10 | 10 (2 Spells) |
| 4 | 44 | VMC కమర్షియల్ కాంప్లెక్స్, సాయిబాబా టెంపుల్ రోడ్, పటమట | 9 | 1 |
| 5 | 45 | బొబ్బా వెంకటేశ్వరరావు (B.V.R) షాపింగ్ కాంప్లెక్స్ | 1, 3 & 5 | 3 (2 Spells) |
| 6 | 46 | A.I.R. కాలనీ షాపింగ్ కాంప్లెక్స్ | 3 & 4 | 2 (2 Spells) |

| | | | | |
|---|---|---|---|---|
| 7 | 48 | IGMC Stadium సమీపమున గల డ్వాక్వా షాపు | 1 | 1 |
| 8 | 65 | దర్శిపేట చేపల మార్కెట్ | 1, 2, 3, 4, 5, 6, 7, 8, 9, 10, 11, 12, 13, 14, 15, 16, 17, 18, 19, 20, 21, 22, 23, 24, 25, 26, 27, 28, 29, 30, 31, 32, 33, 34, 35, 36, 37, 38, 39, 40, 41, 42, 43, C1, C2, C3, C4, C5, C6, C7, C8, C9 & C10 | 53 (2 Spells) |

కావున, ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.120, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ (J1) డిపార్టుమెంటు, ది.31-03-2011 ప్రకారము, పై పట్టికలో పేర్కొనబడిన షాపుల యొక్క లీజు ప్రారంభ తేది, ప్రస్తుతపు అద్దె, సదరు అద్దెపై 33 1/3% పెంపుదల చేయగా వచ్చు మొత్తము మరియు ఆయా కాంప్లెక్స్ ల సమీపములో ప్రస్తుతము కొనసాగుచున్న అద్దె రెండింటిలో ఏది ఎక్కువ అయితే ఆ మొత్తము పెంచుటకు ప్రతిపాదించిన వివరములతో కూడిన జాబితాను యిందుతో జతపరచుచూ, ఆయా షాపులకు ఎదురుగా ప్రతిపాదించిన కాలములకు లీజు పొడిగించు విషయమై నిర్ణయము కొరకు స్థాయి సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N5-110030/2020 – E.No.100082)

***(స్థాయి సంఘం వారి తీర్మానము నెం.192, తేది.19-09-2025 నందు వాయిదా వేయడమైనది &***
***స్థాయి సంఘం వారి తీర్మానము నెం.196, తేది.23-10-2025 నందు వాయిదా వేయడమైనది)***

4/218- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-2 ఏరియాలోని ఈ క్రింది తెలిపిన కాంప్లెక్స్ ల నందలి షాపుల 3 సంవత్సరముల లీజుకాలము పూర్తి అయినందున మరియు సదరు షాపుల యొక్క లీజుకాలము 25 సంవత్సరములు లోపు వున్నందున, సదరు కాంప్లెక్స్ ల నందలి ఈ క్రింది తెలిపిన షాపుల లీజులు రెన్యూవల్ చేయవలసియున్నది.

ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.120, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ (J1) డిపార్టుమెంటు, ది.31-03-2011 ప్రకారము, మూడు సంవత్సరముల లీజు కాలపరిమితి నిండిన షాపులకు లీజుదారులు సమీపంలో ఉన్న షాపుల మునుపటి అద్దె లేదా ప్రస్తుత మార్కెట్ విలువ కంటే 33 1/3% ఎక్కువ మొత్తంలో లీజును పునరుద్ధరించడానికి అంగీకరిస్తే, ఏది ఎక్కువ అయితే దానిని అద్దెగా నిర్ణయించవలసినదిగా తెలియజేసియున్నారు.

షాపింగ్ కాంప్లెక్స్ పేరు మరియు రెన్యూవల్ చేయవలసిన షాపుల నంబర్లు ఈ దిగువ పట్టికలో తెలియజేయడమైనది.

| వ. సంఖ్య | కాంప్లెక్స్ నంబరు | కాంప్లెక్స్ పేరు | లీజు రెన్యూవల్ చేయవలసిన షాపు నంబర్లు | లీజు రెన్యూవల్ చేయవలసిన మొత్తము షాపుల సంఖ్య |
|---|---|---|---|---|
| *1* | *2* | *3* | *4* | *5* |
| 1 | 28 | గరిమెళ్ల సత్యనారాయణ షాపింగ్ కాంప్లెక్స్-I | 3, 4, 7, 8, 9 & 7A | 6 |
| 2 | 29 | గరిమెళ్ల సత్యనారాయణ షాపింగ్ కాంప్లెక్స్-II | FFW2 | 1 (2 Spells) |

| | | | | |
|---|---|---|---|---|
| 3 | 49 | సి.వి.ఆర్.కమర్షియల్ కాంప్లెక్స్ | 14, A6, D12, D18, D24, D42, A1, A2, A3, A4, A7, B28, B31, B32, B33, B34, C5, D13, D15, D16, D17, D20, D25, D37, D38 & D9 | 26 (2 Spells) |

కావున, ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.120, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ (J1) డిపార్టుమెంటు, ది.31-03-2011 ప్రకారము, పై పట్టికలో పేర్కొనబడిన షాపుల యొక్క లీజు ప్రారంభ తేది, ప్రస్తుతపు అద్దె, సదరు అద్దెపై 33 1/3% పెంపుదల చేయగా వచ్చు మొత్తము మరియు ఆయా కాంప్లెక్స్ ల సమీపములో ప్రస్తుతము కొనసాగుచున్న అద్దె రెండిటిలో ఏది ఎక్కువ అయితే ఆ మొత్తము పెంచుటకు ప్రతిపాదించిన వివరములతో కూడిన జాబితాను యిందుతో జతపరచుచూ, ఆయా షాపులకు ఎదురుగా ప్రతిపాదించిన కాలములకు లీజు పొడిగించు విషయమై నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N3-114775/2025 – E.No.100119)

***(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.198, తేది.23-10-2025 నందు వాయిదా వేయడమైనది)***

5/219- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన గాంధీ పార్కు ఎదురుగా గల (4 Wheeler) పార్కింగ్ ప్రదేశము మరియు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వెనుక వైపు గల పార్కింగ్ ప్రదేశముల నందలి పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును ఒక సంవత్సర కాలము పాటు లీజుకు ఇచ్చుటకుగాను ఈ-ఆక్షన్ పోర్టల్ (e-Auction Portal) ద్వారా ది.18-08-2025న టెండరు నోటీసును దినపత్రిక నందు ప్రచురించగా, సదరు టెండరు కొరకు ఈ-ఆక్షన్ పోర్టల్ (e-Auction Portal) నందు ఎవరూ టెండరులను దాఖలు చేసియుండలేదు. మరలా, ది.24-09-2025న షార్టు టెండరు నోటీసును దినపత్రిక నందు ప్రచురించటమైనది. సదరు టెండరు నోటీసు ప్రకారము ది.03-10-2025న ఈ- ఆక్షన్ పోర్టల్ (e-Auction Portal)ను తెరవగా, సింగిల్ బిడ్డర్ టెండరు దాఖలు చేయగా, టెండరు నిబంధనల ప్రకారము ఆఫీసు వారు సూచించిన విధముగా, ట్రేడ్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్, ఆధార్ కార్డు, పాన్ కార్డు, GST డాక్యుమెంట్ మరియు బ్యాంకు ఎకౌంటు మొదటి పేజి మొదలైన పత్రములు సమర్పించియున్నందున, సింగిల్ బిడ్డర్ ఓపెన్ ఆక్షన్ నందు పాల్గొనుటకు అర్హత పొందియున్నారు. తదుపరి, సదరు బిడ్డర్ ఈ-ఆక్షన్ పోర్టల్ (e-Auction Portal) నందు ఓపెన్ ఆక్షన్ లో కోట్ చేసిన వివరములు ఈ క్రింది పట్టికలో తెలియజేయడమైనది.

**గాంధీ పార్కు ఎదురుగా గల (4 Wheeler) పార్కింగ్ ప్రదేశము మరియు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వెనుక వైపు గల పార్కింగ్ ప్రదేశములు (Tender ID No.25305):**

| వ. నెం. | టెండరుదారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన కనీస గుడ్ విల్ రూ. | ఈ-ఆక్షన్ పోర్టల్ (e-Auction Portal) నందు కోట్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD మొత్తము రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 6 | 7 |
| 1 | M/s.GMR Enterprises, Vijayawada. | 49,11,062/- | 49,31,062/- | Rs.12,27,800/- through online vide payment ID No.67357, Dt.01-10-2025 | సింగిల్ బిడ్డర్ |

పై పట్టిక ప్రకారము, M/s.GMR Enterprises, Vijayawada వారు ఈ-ఆక్షన్ పోర్టల్ (e-Auction Portal) నందు రూ.49,31,062/-లు హెచ్చు మొత్తము కోట్ (Quote) చేసియున్నారు. సదరు మొత్తము ఆఫీసు వారిచే నిర్ణయించబడిన అప్ సెట్ మొత్తమునకు రూ.20,000/-లు అదనముగా ఉన్నది.

కేంద్ర ప్రభుత్వము వారు నోటిఫికేషన్ నెం.12/2017 Central Tax (Rate) Under GST, Point No.4, Chapter No.99) అనుసరించి పార్కింగ్ ఫీజు వసూలుపై GST మినహాయింపు ఇవ్వవచ్చునని అకౌంట్స్ కన్సల్టెంట్ వారు సూచనలు యిచ్చియున్నారు. కావున, అకౌంట్స్ కన్సల్టెంట్ వారు ఇచ్చిన సూచనల ప్రకారం, పార్కింగ్ ఫీజు వసూలుపై GST మినహాయింపును స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.SC/2022-2023/187, ది.06-02-2023 నందు ఆమోదించడమైనది.

కావున, గాంధీ పార్కు ఎదురుగా గల (4 Wheeler) పార్కింగ్ ప్రదేశము మరియు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వెనుక వైపు గల పార్కింగ్ ప్రదేశములకు M/s.GMR Enterprises, Vijayawada వారు ఈ-ఆక్షన్ పోర్టల్ (e-Auction Portal) నందు హెచ్చు మొత్తము రూ.49,31,062/-లు ఆఫర్ చేసినందున, పై తెలిపిన కేంద్ర ప్రభుత్వ నోటిఫికేషన్ ప్రకారము, GSTని మినహాయించుచూ మరియు సదరు లీజు మొత్తమును 12 సమ నెలవారీ వాయిదాలుగా చెల్లించు పద్ధతిపై, ఐదు నెలవారీ వాయిదాల మొత్తము రూ.20,54,610/- (రూ.4,10,922/- X 5 నెలలు) లను సెక్యూరిటీ డిపాజిట్ గా చెల్లించిన తదుపరి గాంధీ పార్కు ఎదురుగా గల (4 Wheeler) పార్కింగ్ ప్రదేశము మరియు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వెనుక వైపు గల పార్కింగ్ ప్రదేశముల నందు పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును M/s.GMR Enterprises, Vijayawada వారికి ఒక సంవత్సర కాలము పాటు లీజు కేటాయించు విషయముపై నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N2-110023/2024 – E.No.89727)

***(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.199, తేది.23-10-2025 నందు వాయిదా వేయడమైనది)***

6/220- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన రాజీవ్ నగర్ నందలి మునిసిపల్ పార్కులో 360 చ.అడుగుల విస్తీర్ణముతో గల తాత్కాలిక షెడ్ ను ఒక సంవత్సరము కాలమునకు ఆఫర్ చేసిన గుడ్ విల్ రూ.1,66,000/-లు, గుడ్ విల్ పై అమలులో ఉన్న GST @ 18% రూ.29,880-/లతో కలిపి రూ.1,95,880-/లు మరియు నెలవారీ అద్దె రూ.5,667/-లు మరియు GST @ 18%తో కలిపి చెల్లించు పద్ధతిపై శ్రీ దావు నాగ ఆంజనేయులు గారికి లీజుకు యిచ్చుటకుగాను ఆమోదించిన స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.SC/2023-24/210, dt.10-01-2024ను చదవడమైనది.

శ్రీ దావు నాగ ఆంజనేయులు, లీజుదారుడు నెలవారీ అద్దె రూ.5,667/-లు + GST @ 18%తో కలిపి ఏప్రిల్-2025 వరకు ఎటువంటి బకాయిలు లేకుండా చెల్లించియున్నారు. రాజీవ్ నగర్ నందలి మునిసిపల్ పార్కులో గల తాత్కాలిక షెడ్ కు ప్రస్తుత లీజు కాలపరిమితి ది.02-02-2025తో ముగిసినది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన రాజీవ్ నగర్ నందలి మునిసిపల్ పార్కులో 360 చ.అడుగుల విస్తీర్ణముతో గల తాత్కాలిక షెడ్ కు, ప్రస్తుతము చెల్లించుచున్న నెలవారీ అద్దె మొత్తముపై 33 1/3% చొప్పున పెంచి రూ.7,556/- (ప్రస్తుతం చెల్లించుచున్న నెలవారీ అద్దె రూ.5,667/- + 33 1/3% పెంచిన రూ.1,889/-)లు చెల్లించు పద్ధతి పై శ్రీ దావు నాగ ఆంజనేయులు, లీజుదారుడికి మరియొక మూడు సంవత్సరముల కాలమునకు అనగా ది.03-02-2025 నుండి 02-02-2028 వరకు లీజు పొడిగించు విషయములో తగు నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N4-120602/2023 – E.No.47906)

***(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.200, తేది.23-10-2025 నందు వాయిదా వేయడమైనది)***

7/221- విజయవాడ నగర పాలక సంస్థ నందు ఉన్న 64వ డివిజన్ లోని కుందా వారి కండ్రిక నందు గల శ్రీ సిటీ వెంచర్ కు త్రాగునీటి సదుపాయం కల్పించవలసినదిగా సదరు వెంచర్ వారు కోరియున్నారు. సదరు శ్రీ సిటీ వెంచర్‌కు నీటి సరఫరాను అందించడానికి, సమీపంలోని ELSR నుండి 200mm డయాతో 1.30 కి.మీ పొడవుతో కొత్త లైన్ వేయవలసి ఉన్నది. అందుకు గాను, SoR 2024-25 ఆధారంగా పర్యవేక్షణ ఛార్జీలతో సహా రూ.48.53 లక్షలకు అంచనాలు తయారు చేయటమైనది.

సదరు వెంచర్ కు నీటి సరఫరాను ఈ క్రింది నిబంధనల ఆధారంగా ఇవ్వబడును:

A) పైప్ లైన్ వేయడానికి లబ్ధిదారుడు మొత్తం అంచనా వ్యయం మరియు పర్యవేక్షణ ఛార్జీలతో కలిపి రూ.48.53 లక్షలు.
B) నిర్మాణ దశలో నీరు అందించబడదు.
C) VMC యొక్క ఉప-చట్టాలలో పేర్కొన్న విరాళం మరియు పన్నులతో వ్యక్తిగత HSC లు అందించబడతాయి.
D) కొత్త పైప్ లైన్ వేయుట కొరకు VMC ద్వారా టెండర్లు పిలవడం ద్వారా అమలు చేయబడుతుంది.

కావున "Providing Water Supply Facilities to Sree City venture from NSC Bose Nagar ELSR to Pathapadu Road in 64th Division" పని కోసం M/s.SRK టౌన్‌షిప్ నుండి అంచనా ఛార్జీలు మరియు పర్యవేక్షణ ఛార్జీల తో కలిపి రూ.48.53 లక్షల అంచనా ఛార్జీలలో 100% సేకరించుటకు మరియు వ్యక్తిగత గృహాలకు విరాళం మరియు పన్నుల వర్తింపు VMC యొక్క ఉప-చట్టాల ప్రకారం చేపట్టుటకు గాను ప్రాధాన్యత ప్రాతిపదికపై సదరు పనిని అత్యవసరముగా చేపట్టవలసిన దృష్ట్యా గౌరవ మేయర్ గారి ముందస్తు అనుమతి తీసుకొని వి.యం.సి. సాధారణ నిధుల నుండి పరిపాలన మంజూరు చేసిన పనికి టెండర్లు పిలిచి పని జరుగుచున్నది. కావున సదరు పనిని చేపట్టుటకు టెండర్లు పిలిచిన విధానమును ర్యాటిఫై చేయుటకు ప్రస్తుత స్టాండింగ్ కమిటీ కి ప్రతిపాదించుటకు కోరడమైనది.
(Rc.E11-103685/2025)
***(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.205, తేది.23-10-2025 నందు వాయిదా వేయడమైనది)***

8/222- మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారి సర్క్యులర్ RoC.No.349/2015-J2, Dt.31.12.2015 ప్రకారము రూ.5,00,000/-లు లోపు పనులను నామినేషన్ పద్ధతిపై చేపట్టుటకు స్థాయీ సంఘము వారి అనుమతి తీసుకొనవలసినదిగా ఆదేశములు ఇచ్చియున్నారు. సదరు ఆదేశముల ప్రకారము మరియు విజయవాడ నగరపాలక సంస్థ ఆడిట్ డిపార్టుమెంటు వారి U.O.Note Rc.E.O.A.No.22/2018, Dt.17.02.2025, U.O.Note Rc.E.O.A.No.22/2018,Dt.08.04.2025, U.O.Note Rc.E.O.A.No.22/2018, Dt.19.05.2025 మరియు U.O.Note Rc.E.O.A. No.22/2018, Dt.09.10.2025 ద్వారా పైన తెలిపిన నామినేషన్ పద్ధతిపై ఆమోదము పొందిన అత్యవసరమైన పనులకు స్థాయీ సంఘము వారి Ratification తీసుకొనవలసినదిగా తెలియపరచిన సూచనలను అనుసరించి విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్ -1 ఇంజనీరింగ్ విభాగము నందు రూ.5,00,000/-లు లోపు నామినేషన్ పద్ధతిలో ఆమోదము పొందిన అత్యవసర పనులను వర్క్స్ డివిజన్-1 ఇంజనీరింగ్ విభాగము చేపట్టుట జరిగినది. మొత్తము 193 పనుల వివరములను తయారు చేయడమైనది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ వర్క్ డివిజన్-1 ఇంజనీరింగ్ విభాగము నామినేషన్ పద్ధతిపై ఆమోదము పొందిన అత్యవసరమైన 193 పనుల వివరములు ఈ ప్రియాంబులుకు జతపరచి స్థాయీ సంఘము వారి Ratification ఆమోదము కొరకు ఉంచటమైనది.
(ఆర్.సి.E6-100418/2025)

9/223- విజయవాడ నగర పాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలోని 44వ డివిజన్ లో మణెమ్మ బడ్డీ కొట్టు వీధి నందు గల కొండ రాతి రిటైనింగ్ గోడ కూలిపోయినది. దానివలన పరిసర భవనములు కూలే అవకాశం ఉన్నందున ఆ ప్రదేశంలో నూతన RCC రిటైనింగ్ గోడ నిర్మించవలసినదిగా గౌరవ 44వ డివిజన్ కార్పొరేటర్ కోరి ఉన్నారు.

కావున ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం ఆ ప్రాంతాన్ని సందర్శించి తదనుగుణంగా నూతన RCC రిటైనింగ్ వాల్ నిర్మాణమునకు అంచనాలు SSR 2024-25 రేట్ల ప్రకారం తయారు చేయగా Rs. 38.99 Lakhs వచ్చియున్నది.

| Sl.No. | Name of the work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | 44వ డివిజన్ లో మణెమ్మ బడ్డీ కొట్టు వీధీ RCC రిటైనింగ్ వాల్ నిర్మాణము గురించి. | 38.99 |
| | మొత్తము | 38.99 |

సదరు పనికి తయారు చేయబడిన అంచనా విలువ రూ.38,99,000/-లు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులు నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు గౌరవ స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.
(Rc.E6-111505/2025)

10/224- విజయవాడ నగర పాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలోని 43వ డివిజన్ నందు శ్రేయాస్ హాస్పటల్ వెనుక ఉన్న అబ్దుల్ సత్తార్ సాహెబ్ వీధి కచ్చా రోడ్డును B.T. రోడ్డుగా నిర్మించవలసినదిగా కార్పొరేటర్ గారు వారి లేఖ ద్వారా కోరియున్నారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు తయారు చేయగా SSR 2024-25 రేట్ల ప్రకారము రూ.25,00,000/-లు వచ్చి యున్నది.

| Sl.No. | Name of the work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | 43వ డివిజన్ నందు శ్రేయాస్ హాస్పటల్ వెనుక ఉన్న అబ్దుల్ సత్తార్ సాహెబ్ వీధి కచ్చా రోడ్డును B.T.రోడ్డు నిర్మించుట.<br>B.T. రోడ్డు పొడవు: 320.00 : mt | 25.00 |
| | మొత్తము | 25.00 |

పైన తెలిపిన పనికి తయారు చేసిన అంచనా విలువ రూ.25,00,000/-లు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులు నుండి మంజూరు చేయుటకు అనుమతి కొరకు గౌరవ స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.
(Rc.E6-118180/2025)

11/225- విజయవాడ నగర పాలక సంస్థ, సర్కిల్-1 పరిధి లోని 43వ డివిజన్ నందు గల దశరధ రామి రెడ్డి వీధి సి.సి రోడ్డు నిర్మించవలసినదిగా గౌరవ సభ్యులు రోడ్లు, డ్రైన్లు,వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు తేది.01-09-2025న కార్పొరేటర్ గారు కోరియున్నారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు తయారు చేయగా రేట్ల ప్రకారము SSR 2024-25 రూ. 39,50,000/-లు వచ్చియున్నది.

| Sl.No. | Name of the work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | 43వ డివిజన్ నందు గల దశరథ రామి రెడ్డి వీధి సి.సి రోడ్డు నిర్మించుట. | 39.50 |
| | మొత్తము | 39.50 |

పైన తెలిపిన పనికి తయారు చేసిన అంచనా విలువ రూ.39,50,000/-లు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులు నుండి మంజూరు చేయుటకు అనుమతి కొరకు గౌరవ స్టాండింగ్ కమిటీవారి ఆమోదమునకు ఉంచడమైనది.
(Rc.E6-118182/2025)

12/226- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలోని 44వ డివిజన్ లోని బైపాస్ రోడ్డు లేబర్ కాలనీకి వెళ్ళే రోడ్డు కచ్చా రోడ్డు అయ్యి సైడ్ డ్రైన్లు లేనందున వర్షం వచ్చినపుడు నీరు నిలిచి వాహనదారులకు మరియు పాదచారులకు ఇబ్బందికరంగా ఉందని, గౌరవ 44వ డివిజన్ కార్పొరేటర్ రోడ్డు మరియు డ్రైన్ వేయవలసినదిగా కోరియున్నారు. సదరు కచ్చా రోడ్డు నందు CC రోడ్డు మరియు డ్రైన్ నిర్మించవలసిందిగా ఉన్నతాధికారులు ఆదేశించారు. కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు తయారు చేయగా SSR 2024-25 రేట్ల ప్రకారము రూ.35,90,000/-లు వచ్చియున్నది.

| Sl.No. | Name of the work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | బైపాస్ రోడ్డు నుండి లేబర్ కాలనీకి వెళ్ళే రోడ్డు నందు CC డ్రైన్ మరియు రోడ్డు నిర్మించుట గురించి. | 35.90 |
| | మొత్తము | 35.90 |

అంచనా విలువ రూ.35,90,000/-లు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులు నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు ప్రతిపాదనను గౌరవ స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.
(Rc.E6-113954/2025)

13/227- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలోని 49వ డివిజన్ లోని జగుపిళ్ళ రామారావు వీధిలో (D.No: 6-1/17-20/B) ఇటీవల కురిసిన వర్షాలకు కొండ చరియలు మట్టి జారి క్రింద ఇంటి ఆవరణలో పడ్డాయి. సదరు ప్రాంతం లోని నివాసాలు స్థిరత్వం, భద్రత దృష్ట్యా రిటైనింగ్ వాల్ నిర్మించాల్సినదిగా టౌన్ ప్లానింగ్ విభాగము వారు U.O.నోటు ద్వారా కోరియున్నారు. ఉన్నతాధికారుల ఆదేశముల ప్రకారం సదరు పనికి అంచనాలు తయారు చేయగా SoR 2024-25 రేట్ల ప్రకారము రూ.29,78,000/-లు వచ్చియున్నది.

| Sl.No. | Name of the work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | 49వ డివిజన్ లోని జగుపిళ్ళ రామారావు వీధిలో (D.No: 6-1/17-20/B) రిటైనింగ్ వాల్ నిర్మించుట గురించి. | 29.78 |
| | మొత్తము | 29.78 |

అంచనా విలువ రూ.29,78,000/-లు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులు నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు గౌరవ స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.
(Rc.E6-118637/2025)

14/228- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలోని హెడ్ వాటర్ వర్క్స్ నందు గల 16 MGD ఫిల్టరేషన్ ప్లాంట్ నెంబర్ II లో గల ఫిల్టర్ బెడ్స్ లోని ఫిల్టర్ మీడియాను మార్చుట కొరకు స్థాయీ సంఘము వారి ముందుచటమైనది.

ప్రస్తుతం హెడ్ వాటర్ వర్క్స్ లోని 16 MGD ఫిల్టరేషన్ ప్లాంట్ నెంబర్ II పనితీరు వడపోత ప్రక్రియలో పేలవంగా ఉండి టర్బిడిటీ సమయంలో వడపోత ప్రక్రియకు ముందు మరియు తరువాత నీటి టర్బిడిటీ విలువలు అధిక టర్బిడిటీ విలువలను పొందుతున్నాయి. ఈ సమస్యను అధిగమించడానికి టర్బిడిటీ స్థాయిలను తగు ప్రమాణాలకు తగ్గించడానికి ప్లాంట్ యొక్క నిర్వహణలో ఎక్కువ ఆలమ్ పటికను వినియోగించడము జరుగుచున్నది మరియు నీటి శుద్ధి ప్లాంట్ సామర్థ్యాన్ని పెంచడానికి ఫిల్టర్ బెడ్‌లను క్రమం తప్పకుండా బ్యాక్‌వాష్ చేయడం అత్యంత అవసరం.

ఈ సదరు బెడ్స్ లోని ప్రస్తుత ఫిల్టర్ మీడియా తగిన ప్రమాణాలకు అనుగుణంగా లేకపోవడం గుర్తించడమైనది. బెడ్ వాష్ సమయంలో పై పొరలోని ఇసుక భాగం తగ్గుట వలన నీటి నాణ్యతను ప్రామాణికంగా నిర్వహించడం సమస్యాత్మకంగా అవుచున్నది. అందువల్ల హెడ్ వాటర్ వర్క్స్ లోని 16 MGD ఫిల్టరేషన్ ప్లాంట్ నెంబర్ II లోని నాలుగు ఫిల్టర్ బెడ్‌లలో ఉన్న ఫిల్టర్ మీడియాను తీసివేసి కొత్తగా ఫిల్టర్ బెడ్స్ నందు గ్రేడెడ్ క్వార్ట్జ్ కంకర మరియు ఫిల్టర్ ఇసుకను భర్తీ చేయడం అత్యవసరం అగుచున్నది మరియు ప్రస్తుతం ఎయిర్ బ్లోయర్ కొరకు ఉన్న జి.ఐ పైప్ లైన్ తుప్పు పట్టి నిర్మాణం దెబ్బతినడం జరిగింది. అందువల్ల తుప్పు పట్టిన పాత జి.ఐ పైప్ లైన్ స్థానంలో కొత్త జి.ఐ పైప్ లైన్ ను ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఉన్నది.

కావున నగరపాలక సంస్థ నందు గల హెడ్ వాటర్ వర్క్స్ లోని 16 MGD ఫిల్టరేషన్ ప్లాంట్ నెంబర్ II లో గల ఫిల్టర్ బెడ్స్ లోని ఫిల్టర్ మీడియాను మార్చుట నిమిత్తము తయారు చేసిన అంచనా మొత్తము రూ.40,30,000/- లకు పరిపాలన మంజూరు చేయుటకు మరియు ఈ పని ఖర్చు 2025-2026 బడ్జెట్ సాధారణ నిధులు నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు మరియు e-procurement ప్లాట్ ఫాం నుండి టెండర్ పిలుచుటకు అనుమతి కోరుచు స్టాండింగ్ కమిటి వారి ఆమోదమునకు ముందుంచడమైనది.
(Rc.E6-118473/2025)

15/229- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలోని హెడ్ వాటర్ వర్క్స్ నందు గల 16 MGD ఫిల్టరేషన్ ప్లాంట్ నెంబర్ I లో గల ఫిల్టర్ బెడ్స్ లోని ఫిల్టర్ మీడియాను మార్చుట కొరకు స్థాయీ సంఘము వారి ముందుచటమైనది.

ప్రస్తుతం హెడ్ వాటర్ వర్క్స్ లోని 16 MGD ఫిల్టరేషన్ ప్లాంట్ నెంబర్ I పనితీరు వడపోత ప్రక్రియలో పేలవంగా ఉండి టర్బిడిటీ సమయంలో వడపోత ప్రక్రియకు ముందు మరియు తరువాత నీటి టర్బిడిటీ విలువలు అధిక టర్బిడిటీ విలువలను పొందుతున్నాయి. ఈ సమస్యను అధిగమించడానికి టర్బిడిటీ స్థాయిలను తగు ప్రమాణాలకు తగ్గించడానికి ప్లాంట్ యొక్క నిర్వహణలో ఎక్కువ ఆలమ్ పటికను వినియోగించడము జరుగుచున్నది మరియు నీటి శుద్ధి ప్లాంట్ సామర్థ్యాన్ని పెంచడానికి ఫిల్టర్ బెడ్‌లను క్రమం తప్పకుండా బ్యాక్‌వాష్ చేయడం అత్యంత అవసరం.

ఈ సదరు బెడ్స్ లోని ప్రస్తుత ఫిల్టర్ మీడియా తగిన ప్రమాణాలకు అనుగుణంగా లేకపోవడం గుర్తించడమైనది. బెడ్ వాష్ సమయంలో పై పొరలోని ఇసుక భాగం తగ్గుట వలన నీటి నాణ్యతను ప్రామాణికంగా నిర్వహించడం సమస్యాత్మకంగా అవుచున్నది. అందువల్ల హెడ్ వాటర్ వర్క్స్ లోని 16 MGD ఫిల్టరేషన్ ప్లాంట్ నెంబర్ I లోని నాలుగు ఫిల్టర్ బెడ్‌లలో ఉన్న ఫిల్టర్ మీడియాను తీసివేసి కొత్తగా ఫిల్టర్ బెడ్స్ నందు గ్రేడెడ్ క్వార్ట్జ్ కంకర మరియు ఫిల్టర్ ఇసుకను భర్తీ చేయడం అత్యవసరం అగుచున్నది మరియు ప్రస్తుతం ఎయిర్ బ్లోయర్ కొరకు ఉన్న జి.ఐ పైప్ లైన్ తుప్పు పట్టి నిర్మాణం దెబ్బతినడం జరిగింది. అందువల్ల తుప్పు పట్టిన పాత జి.ఐ పైప్ లైన్ స్థానంలో కొత్త జి.ఐ పైప్ లైన్ ను ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఉన్నది.

కావున నగరపాలక సంస్థ నందు గల హెడ్ వాటర్ వర్క్స్ లోని 16 MGD ఫిల్టరేషన్ ప్లాంట్ నెంబర్ I లో గల ఫిల్టర్ బెడ్స్ లోని ఫిల్టర్ మీడియాను మార్చుట నిమిత్తము తయారు చేసిన అంచనా మొత్తము రూ.39,06,000/- లకు పరిపాలన మంజూరు చేయుటకు మరియు ఈ పని ఖర్చు 2025-2026 బడ్జెట్ సాధారణ నిధులు నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు మరియు e-procurement ప్లాట్ ఫాం నుండి టెండర్ పిలుచుటకు అనుమతి కోరుచు స్టాండింగ్ కమిటి వారి ఆమోదమునకు ముందుంచడమైనది.
(Rc.E6-118476/2025)

16/230- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలోని హెడ్ వాటర్ వర్క్స్ నందు గల 8 MGD ఫిల్టరేషన్ ప్లాంట్ లో గల ఫిల్టర్ బెడ్స్ లోని ఫిల్టర్ మీడియాను మార్చుట కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచటమైనది.

ప్రస్తుతం హెడ్ వాటర్ వర్క్స్ లోని 8 MGD ఫిల్టరేషన్ ప్లాంట్ పనితీరు వడపోత ప్రక్రియలో పేలవంగా ఉండి టర్బిడిటీ సమయంలో వడపోత ప్రక్రియకు ముందు మరియు తరువాత నీటి టర్బిడిటీ విలువలు అధిక టర్బిడిటీ విలువలను పొందుతున్నాయి. ఈ సమస్యను అధిగమించడానికి టర్బిడిటీ స్థాయిలను తగు ప్రమాణాలకు తగ్గించడానికి ప్లాంట్ యొక్క నిర్వహణలో ఎక్కువ ఆలమ్ పటికను వినియోగించడము జరుగుచున్నది మరియు నీటి శుద్ధి ప్లాంట్ సామర్థ్యాన్ని పెంచడానికి ఫిల్టర్ బెడ్లను క్రమం తప్పకుండా బ్యాక్‌వాష్ చేయడం అత్యంత అవసరం.

ఈ సదరు బెడ్స్ లోని ప్రస్తుత ఫిల్టర్ మీడియా తగిన ప్రమాణాలకు అనుగుణంగా లేకపోవడం గుర్తించడమైనది. బెడ్ వాష్ సమయంలో పై పొరలోని ఇసుక భాగం తగ్గుట వలన నీటి నాణ్యతను ప్రామాణికంగా నిర్వహించడం సమస్యాత్మకంగా అవుచున్నది. అందువల్ల హెడ్ వాటర్ వర్క్స్ లోని 8 MGD ఫిల్టరేషన్ ప్లాంట్‌లోని ఫిల్టర్ బెడ్లలో ఉన్న నాలుగు ఫిల్టర్ బెడ్లలో ఉన్న ఫిల్టర్ మీడియాను తీసివేసి కొత్తగా ఫిల్టర్ బెడ్స్ నందు గ్రేడెడ్ క్వార్ట్జ్ కంకర మరియు ఫిల్టర్ ఇసుకను భర్తీ చేయడం అత్యవసరం అగుచున్నది మరియు ప్రస్తుతం ఎయిర్ బ్లోయర్ కొరకు ఉన్న జి.ఐ పైప్ లైన్ తుప్పు పట్టి నిర్మాణం దెబ్బతినడం జరిగింది. అందువల్ల తుప్పు పట్టిన పాత జి.ఐ పైప్ లైన్ స్థానంలో కొత్త జి.ఐ పైప్ లైన్ ను ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఉన్నది.

కావున నగరపాలక సంస్థ నందు గల హెడ్ వాటర్ వర్క్స్ లోని 8 MGD ఫిల్టరేషన్ ప్లాంట్ లో గల ఫిల్టర్ బెడ్స్ లోని ఫిల్టర్ మీడియాను మార్చుట నిమిత్తము తయారు చేసిన అంచనా మొత్తము రూ.44,26,000/- లకు పరిపాలన మంజూరు చేయుటకు మరియు ఈ పని ఖర్చు 2025-2026 బడ్జెట్ సాధారణ నిధులు నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు మరియు e-procurement ప్లాట్ ఫాం నుండి టెండర్ పిలుచుటకు అనుమతి కోరుచు స్టాండింగ్ కమిటి వారి ఆమోదమునకు ముందుంచడమైనది.
(Rc.E6-118470/2025)

17/231- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్–1 పరిధిలోని 46వ డివిజన్‌లో, కె.టి. రోడ్ వద్ద సీవీఆర్ ఫ్లై-ఓవర్ కింద ఉన్న ప్రస్తుత డ్రెయిన్ తీవ్రంగా దెబ్బతిన్న స్థితిలో ఉందని ఫీల్డ్ ఇన్స్పెక్షన్ సందర్భంగా గమనించబడింది. డ్రెయిన్ పొడవు అంతటా రక్షణ గోడలు లేదా ఎంబాంక్‌మెంట్ లేకపోవడం వల్ల సైడ్ స్లోపులు క్షీణించి కూలిపోతూ, నీటి సహజ ప్రవాహం అడ్డంకికి గురవుతోంది. ఫలితంగా వర్షాకాలంలో నీరు నిలిచిపోవడం వలన డ్రెయిన్ సామర్థ్యం గణనీయంగా తగ్గుతోంది.

ఈ డ్రెయిన్ ఆ ప్రాంతంలోని ప్రధాన అవుట్‌ఫాల్ డ్రెయిన్‌గా పనిచేస్తూ, అప్‌స్ట్రీమ్ ప్రాంతాల నుండి అధిక మోతాదులో వర్షపు నీటి ప్రవాహాన్ని సేకరిస్తుంది. అయితే, ప్రస్తుత నిర్మాణం బలహీనంగా ఉండటంతో, భారీ వర్షాల సమయంలో ఎగువ ప్రాంతాల్లో నీరు పొంగిపడి స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయి.

పై పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, డ్రెయిన్ వెంబడి ఆర్‌సీసీ డ్రెయిన్ వాల్ నిర్మించడం మరియు పాత డ్రెయిన్ ను పునరుద్ధరించి బలపరచడం అత్యావశ్యకం, దీని ద్వారా వర్షపు నీటి ప్రవాహం నిరంతరంగా కొనసాగి, డ్రెయినేజీ వ్యవస్థ సమర్థత మరియు పరిసర ప్రాంతాల నీటి పారుదల మెరుగుపడుతుంది.

కావున సదరు పనికి అంచనాలు తయారు చేయగా SSR 2024-25 రేట్ల ప్రకారము రూ.35.00 లక్షలు వచ్చియున్నది.

| S.No. | Name of the work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలో 46వ డివిజన్ నందు కె.టి రోడ్ లో CVR ఫ్లై-ఓవర్ కింద ఆర్‌సీసీ అవుట్ ఫాల్ డ్రైన్ నిర్మాణం చేయుట కొరకు. | 35.00 |
| | మొత్తము | 35.00 |

సదరు ఖర్చును అనగా రూ.35.00 లక్షలు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల బడ్జెట్ నందు ఖర్చు చేయుటకు అనుమతి కోరుతూ స్థాయి సంఘం వారి ముందుంచటమైనది.
(Rc.E6-118116/2025)

18/232- విజయవాడ నగర పాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలోని 43వ డివిజన్ కార్పొరేటర్ గారు ట్రాన్స్ పోర్ట్ ఆఫీస్ రోడ్డుకు సీసీ డ్రైన్ లు నిర్మించవలసినదిగా కోరియున్నారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు తయారు చేయగా SSR 2024-25 రేట్ల ప్రకారము రూ .46,36,000/- లు వచ్చియున్నది.

| Sl.No | Name of the work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | 43వ డివిజన్ లో ట్రాన్స్ పోర్ట్ ఆఫీస్ రోడ్డుకు సీసీ డ్రైన్ లు నిర్మించుట. | 46.36 |
| | మొత్తము | 46.36 |

పైన తెలిపిన పనికి తయారు చేసిన అంచనా విలువ రూ .46,36,000/- లు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులు నుండి మంజూరు చేయుటకు అనుమతి కొరకు గౌరవ స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.
(Rc.E6-118181/2025)

19/233- విజయవాడ నగర పాలక సంస్థ, సర్కిల్ 1-పరిధిలోని 43వ డివిజన్ కార్పొరేటర్ గారు వి.ఎం.సి కమ్యూనిటీ హాల్ చుట్టు పక్కల ఉన్న క్రాస్ రోడ్లకు సీసీ డ్రైన్ లు నిర్మించవలసినదిగా కోరియున్నారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు తయారు చేయగా SSR 2024-25 రేట్ల ప్రకారము రూ .46,50,000/- లు వచ్చియున్నది.

| Sl.No. | Name of the work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | 43వ డివిజన్ లో విఎంసి కమ్యూనిటీ హాల్ చుట్టు పక్కల ఉన్న క్రాస్ రోడ్లకు సీసీ డ్రైన్ లు నిర్మించుట. | 46.50 |
| | మొత్తము | 46.50 |

పైన తెలిపిన పనికి తయారు చేసిన అంచనా విలువ రూ .46,50,000/- లు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులు నుండి మంజూరు చేయుటకు అనుమతి కొరకు గౌరవ స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.
(Rc.E6-118179/2025)

20/234- విజయవాడ నగర పాలక సంస్థ, పరిధిలో ఇటీవలి సంవత్సరాల్లో భూగర్భ జల స్థాయి క్రమంగా తగ్గిపోవడంవలన త్రాగునీటి సరఫరా మరియు ఇతర అవసరాల కోసం నీటి కొరత సమస్య తీవ్రమవుతోంది. వర్షాకాలంలో పడే నీటిని సక్రమంగా సేకరించకపోవడంవలన, అది వృథా అవుతూ, భూగర్భ జలాల నీటి మట్టము తరిగిపోతున్నాయి.

ఈ పరిస్థితుల్లో ఉన్నత అధికారుల ఆదేశముల మేరకు పట్టణంలో వర్షపు నీటి సంరక్షణ (Rain Water Harvesting) పద్ధతులను ప్రోత్సహించడం అత్యంత అవసరమైనదిగా భావిస్తున్నాము. వర్షపు నీటి సేకరణ ద్వారా భూగర్భ జల నిల్వలు పెరగడమే కాకుండా, పట్టణంలో నీటి కొరతను నివారించవచ్చు.

ఈ నేపథ్యంలో, పట్టణంలోని సర్కిల్-1 పరిధిలోని అన్ని వార్డుల్లో మొత్తం 18 వర్షపు నీటి సేకరణ నిర్మాణాలను (Rain Water Harvesting Structures) ఏర్పాటు చేయాలని నిర్ణయించడమైనది. ఈ నిర్మాణాల ద్వారా వర్షపు నీటిని భూగర్భ జలాల్లోకి చొప్పించడానికి అనువైన విధంగా సాంకేతిక పద్ధతులు అనుసరించబడతాయి.

విజయవాడ నగర పాలక సంస్థ, సర్కిల్–1 పరిధిలో వర్షపు నీటి సంరక్షణ గుంతలు (Rain Water Harvesting Pits) తక్షణమే ఏర్పాటు చేయుటకు SSR 2024-25 రేట్ల ప్రకారము అంచనాలు తయారు చేయగా రూ.48.70 లక్షలు వచ్చియున్నది.

| Sl.No. | Name of the work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | Providing Rain Water Harvesting Pits (RHP) in Circle-1 Area. | 48.70 |
| | మొత్తము | 48.70 |

సదరు ఖర్చును అనగా రూ.48.70 లక్షలు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల బడ్జెట్ నందు ఖర్చు చేయుటకు అనుమతి కోరుతూ స్థాయి సంఘము వారి ముందుంచటమైనది.
(Rc.E6-118110/2025)

21/235- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసు లో వున్న వారి సొంత భవనములకు గవర్నమెంటు వారి ఉత్తర్వులు నెం. G.O.Ms.No.198, MA&UD Department of Andhra Pradesh, dt.24-11-2020 ప్రకారము అస్సెస్స్ మెంట్ నెం. 1073252883 నకు ఆస్తిపన్ను మినహాయింపు ఇవ్వవలసినదిగా శ్రీ సి. హెచ్. బాలాజీ, మాజీ సైనిక ఉద్యోగి కోరియున్నారు.

రాష్ట్ర ప్రభుత్వము వారు జారీ చేసిన ఆంధ్ర ప్రదేశ్ గెజిట్ నోటిఫికేషన్ లోని సెక్షన్ 88 సబ్ సెక్షన్ 5(ii) నందు ఈ క్రింది షరతులకు లోబడి, ఆస్తిపన్నును చెల్లించుట మాజీ సైనికోద్యోగుల వితంతువులు మరియు సర్వీసులో వున్న రక్షణశాఖ సిబ్బందికి చెంది యుండి యజమాని అనుభవించుచున్న ఒక నివాసమునకు మరియు భూములకు మినహాయించ వచ్చును:-

(ఎ) స్వీయ అధీనము : గృహములు అతను లేక ఆమె ఆధీనములో ఉండవలెను. సర్వీసులో ఉన్న రక్షణ శాఖ సిబ్బంది విషయములో అతను విధి నిర్వహణలో ఉన్నప్పుడు అతని కుటుంబ సభ్యుల ఆధీనములో గృహము ఉండవలెను.

(బి) ఒక భవనము/స్థలము మాత్రమే: మాజీ సైనికోద్యోగి/వితంతువు/సర్వీసులో ఉన్న రక్షణ శాఖ సిబ్బంది ఎంపిక చేసుకొనునట్టి ఒకే ఒక్క గృహము/ఆస్తి మాత్రమే ఆస్థి పన్ను నుండి మినహాయింపుకు వర్తించును.

సర్కిల్-2 పరిధిలో ఈ దిగువున తెలిపిన మాజీ సైనిక ఉద్యోగి ఇంటిపన్ను మినహాయింపు కొరకు అర్జీ ధాఖలు చేసియున్నారు. సదరు మాజీ సైనికుడు వారి భవనము నందు సొంతముగానే వుండినారు. ఎటువంటి అద్దె దారులకు ఇచ్చి యుండలేదు.

EX-SERVICEMAN PROPERTY TAX EXEMPTION AS ON 01-04-2026

| Sl. No. | File No. | Name (Sarvasri) | Assessment No. | Ward No. | Present Half Year Tax Rs. |
|---|---|---|---|---|---|
| 1 | A6-108884/2025 | Sri Chinimilli Balaji | 1073252883 | 53 | 2,132/- |

కావున సదరు పై తెలిపిన పరతులకు లోబడి రాష్ట్ర ప్రభుత్వము వారు జారీ చేసిన ఆంధ్ర ప్రదేశ్ గెజిట్ నోటిఫికేషన్ లోని G.O.Ms.No.198, MA&UD Department of Andhra Pradesh, dt.24-11-2020 ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని పై తెలిపిన అస్సెస్స్ మెంటుకు ఆస్తిపన్ను01-04-2026 నుండి మినహాయింపు ఇచ్చు విషయములో స్థాయి సంఘము వారి ముందు ఉంచబడిన ఆఫీసు సూచనను చదవటమైనది.
(Rc.AC2/A6-108884/2025)

22/236- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని సర్కిల్ – 2, వార్డు నెం.21A నందు గల శ్రీయుత S.V.V Estates (స్వర్ణా ప్యాలెస్) వారికి చెందిన అస్సెస్స్ మెంట్ నెం.1073085914 గల ఆస్తిపై విజయవాడ నగరపాలక సంస్థ వారు ది.01/04/2011 అర్ధ సంవత్సరం నుండి ఆస్తి పన్నును రూ.2,35,887/- నుండి రూ.3,51,987/- కు పెంచబడినది. సదరు పెంపుదల పై రివిజన్ పిటిషన్ నెం.373/2011 దాఖలు చేసియున్నారు. సదరు రివిజన్ పిటిషన్ పై విచారణ జరిపి, సదరు పెంపుదల చేసిన పన్నును నిర్ధారిస్తూ సదరు రివిజన్ పిటిషన్ ను పరిష్కరించడమైనది. సదరు పెంపుదలపై అసెస్సీదారుడు గౌరవనీయులైన II అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు అప్పీల్ CMA నెం.220/2011 దాఖలు చేయడం జరిగినది. ది10/10/2017న గల గౌరవ న్యాయస్థానం వారి తీర్పునందు సదరు పన్ను పెంపుదలను ఖాయపరచటమైనది.

తదుపరి విజయవాడ నగరపాలక సంస్థ వారు ది.10/11/2017న నోటీసు నెం. Rc.AC-II/A9- 140340/2011 ద్వారా అసెస్సీదారునకు నోటీసును అందజేసినారు మరియు HMC చట్టం 1955 లోని సెక్షన్ 269 (2) నిబంధనల ప్రకారం పేర్కొన్న చెల్లింపుపై జరిమానాతో సహా రూ.31,23,132/- ఆస్తిపన్ను బకాయిలను చెల్లించాలని అసెస్సీదారునకు తెలియజేయబడినది. సదరు నోటీసుకు అసెస్సీదారుడు స్పందించకపోవడంతో ది.16/12/2017న APMC చట్టం సెక్షన్ 23/1981 సెక్షన్ 6 (3) మరియు సెక్షన్ 8 (2) నిబంధనల ప్రకారం అసెస్సీకి **జప్తు** నోటీసు జారీ చేయటమైనది.

సదరు కోర్టు ఉత్తర్వులు అనంతరం అసెస్సీదారుడు ది.09/08/2018న ఒక అర్జీ సమర్పించియున్నారు మరియు సదరు అర్జీ నందు CMSASR నెం.1570/2018ను, ది.05/01/2018న గౌరవ హైకోర్టులో దాఖలు చేయబడిందని మరియు సదరు దావా లిస్టు కాబడలేదని మరియు సదరు కేసు గౌరవ హైకోర్టులో పెండింగ్‌లో ఉందని మరియు నేటి వరకు దానికి నెంబర్ ఇవ్వబడలేదని తెలియజేసినారు. విజయవాడ నగరపాలక సంస్థ రూ.31,23,132/-ల మొత్తము చెల్లించవలసినదిగా తెలియజేయుచూ జారీ చేసిన జప్తు నోటీసు తేదీ.16/12/2017పై, గౌరవ హైకోర్టును ఆశ్రయించి W.P.No.43165/2017ను దాఖలు చేసినారు మరియు గౌరవ కోర్టు వారు సదరు కేసుకు సంబంధించిన ఉత్తర్వులనందు అసెస్సీదారుడు విజయవాడ నగరపాలక సంస్థ వారికి రూ.10,00,000/- డిపాజిట్ చేయాలని ఆదేశించింది మరియు గౌరవనీయ హైకోర్టు ఆదేశించిన విధంగా అసెస్సీదారుడు రూ.10,00,000/- మొత్తాన్ని విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించినాడు.

అసెస్సీదారుడికి ఆస్తి పన్ను మరియు జరిమానాగా రూ.46,34,846/-లు చెల్లించాలని మరియొక జప్తు నోటీసు జారీ చేయట జరిగినది. సదరు నోటీసును సవాలు చేయుచు అసెస్సీదారుడు గౌరవ హైకోర్టును ఆశ్రయించి W.P.No.17129/2021ను దాఖలు చేసినారు. సదరు రిట్ పిటిషన్‌లో గౌరవ హైకోర్టు వారు ది.16/08/2021న గల ఉత్తర్వుల యందు అసెస్సీదారుడు సదరు బకాయి మొత్తంలో 1/4 వంతును 2 వారాలలోపు మరియు మరో 1/4 వంతును 2 వారాలలోపు విజయవాడ నగరపాలక సంస్థ వారికి జమ చేయవలెను అనే షరతును విధించినారు. మరియు సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దని విజయవాడ నగరపాలక సంస్థ వారిని ఆదేశించినది. సదరు కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం అసెస్సీదారుడు ది.31/08/2021న చెక్కు నెంబర్.051367 ద్వారా రూ.11,58,712/-లు మరియు ది.12/09/2021న చెక్కు నెంబర్.015370 ద్వారా రూ.11,58,712/-లు మొత్తాన్ని చెల్లించారు. సదరు డిపాజిట్ చేసిన మొత్తములను పెనాల్టీ క్రింద సర్దుబాటు చేసినందున అసెస్సీదారుడు గౌరవ హైకోర్టును ఆశ్రయించి WP.No.6655/2024, తేదీ.07/03/2024 దాఖలు చేసి, తానూ చెల్లించిన మొత్తము నందు జరిమానా రూపంలో చెల్లించిన రూ.9,91,593/- మొత్తాన్ని అసలకు సర్దుబాటు చేయమని విజయవాడ నగరపాలక సంస్థ వారిని ఆదేశించాలని అసెస్సీదారుడు కోర్టు వారిని అభ్యర్థించినాడు. సదరు రిట్ పిటిషన్‌నకు సంబంధించి గౌరవ హైకోర్టు వారు ది.28/03/2024న ఆదేశాలు జారీ చెయుచూ, విజయవాడ నగరపాలక సంస్థ అధికారులకు ఈ క్రింది విధంగా సూచనలు ఇవ్వటమైనది.

a) జి.ఓ.ఎం.ఎస్.నం.35, తేదీ.29.02.2024 ప్రకారం మాఫీ కోరుతూ దరఖాస్తు చేసుకునే స్వేచ్ఛ పిటిషనర్‌కు ఉంది.

b) అటువంటి దరఖాస్తుపై, సంబంధిత అధికారులు 21.03.2023 తేదీన పిటిషనర్ సమర్పించిన ప్రాతినిధ్య పత్రంపై ఉత్తర్వులను ఇవ్వబడియున్నదిగాను మరియు చట్టానికి అనుగుణంగా తగిన ఉత్తర్వులు జారీ చేయాలి మరియు జి.ఓ.ఎం.ఎస్.నం.35, తేదీ.29.02.2024 ప్రకారం పిటిషనర్ సమర్పించిన దరఖాస్తు అందిన తేదీ నుండి నాలుగు (04) వారాల వ్యవధిలో పిటిషనర్‌కు తెలియజేయాలి.

c) అటువంటి ప్రక్రియ జరిగే వరకు, పిటిషనర్‌పై ఎటువంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దని కార్పొరేషన్‌ను ఆదేశించబడింది.

d) అసెస్సీదారుడు జరిమానా రూపములో చెల్లించిన రూ.9,91,593/- మొత్తాన్ని సర్దుబాటు చేసిన దరిమిలా బకాయిలు చెల్లించాలని మరియు అదే మొత్తం ది.21/03/2024న పిటిషనర్ సమర్పించిన ప్రాతినిధ్య పత్రంపై కార్పొరేషన్ జారీ చేసిన ఆదేశాల ఫలితానికి లోబడి ఉంటుంది.

విజయవాడ నగరపాలక సంస్థ వారు గౌరవ హైకోర్టు వారి ఉత్తర్వులను అమలుచేయు విషయములో తదుపరి చర్యలు నిమిత్తము సదరు ఆస్తి యొక్క యజమానిని విచారణకు పిలిపించి వారి వద్ద నుండి లిఖితపూర్వకమైన వివరణ తీసుకొనటమైనది. సదరు అసెస్సీదారుడు జరిమానా రూపములో సర్దుబాటు చేసిన రూ.9,91,593/- మొత్తాన్ని సదరు ఆస్తికి చెల్లించవలసిన ఆస్తి పన్ను బకాయిలకు ఈ క్రింది విధముగా సర్దుబాటు చేయవలసినదిగా కోరినారు.

అట్లు సర్దుబాటు చేసిన యెడల పెండింగ్ లో ఉన్న కోర్టు కేసులను ఉపసంహరించుగలవారమని తెలియజేసినారు. M/s S.V.V. Estate చెల్లించిన మొత్తమును 2011-2012/2 నుండి 2022-2023/2 అర్ధ సంవత్సరం వరకు సర్దుబాటు చేసిన స్టేట్మెంట్ (1)గా చూపటమైనది.

**స్టేట్మెంట్ – 1**

| Sl.No. | Period | Demand | | Collection | | Balance | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | Tax | Late Payment Penalty | Tax | Late Payment Penalty | Tax | Late Payment Penalty | Total due |
| 1 | 2011-2012-2 | 351987 | 6939 | 351987 | 6939 | 0 | 0 | 0 |
| 2 | 2012-2013-1 | 351987 | 6939 | 351987 | 6939 | 0 | 0 | 0 |
| 3 | 2012-2013-2 | 351987 | 6939 | 351987 | 6939 | 0 | 0 | 0 |
| 4 | 2013-2014-1 | 351987 | 6939 | 351987 | 6939 | 0 | 0 | 0 |
| 5 | 2013-2014-2 | 351987 | 6939 | 351987 | 6939 | 0 | 0 | 0 |
| 6 | 2014-2015-1 | 352437 | 6939 | 352437 | 6939 | 0 | 0 | 0 |
| 7 | 2014-2015-2 | 351987 | 6912 | 351987 | 6912 | 0 | 0 | 0 |
| 8 | 2015-2016-1 | 351987 | 6912 | 351987 | 6912 | 0 | 0 | 0 |
| 9 | 2015-2016-2 | 351987 | 6912 | 351987 | 6912 | 0 | 0 | 0 |
| 10 | 2016-2017-1 | 351987 | 6912 | 351987 | 6912 | 0 | 0 | 0 |
| 11 | 2016-2017-2 | 351987 | 48233 | 351987 | 48233 | 0 | 0 | 0 |
| 12 | 2017-2018-1 | 351987 | 257242 | 351987 | 257242 | 0 | 0 | 0 |
| 13 | 2017-2018-2 | 351987 | 316800 | 351987 | 316800 | 0 | 0 | 0 |
| 14 | 2018-2019-1 | 351987 | 396342 | 351987 | 300036 | 0 | 0 | 0 |
| 15 | 2018-2019-2 | 351987 | 359040 | 351987 | 0 | 0 | 0 | 0 |
| 16 | 2019-2020-1 | 351987 | 316800 | 351987 | 0 | 0 | 0 | 0 |
| 17 | 2019-2020-2 | 351987 | 274560 | 351987 | 0 | 0 | 0 | 0 |
| 18 | 2020-2021-1 | 351987 | 225280 | 351987 | 0 | 0 | 0 | 0 |
| 19 | 2020-2021-2 | 351987 | 190080 | 351987 | 0 | 0 | 0 | 0 |
| 20 | 2021-2022-1 | 387186 | 157696 | 387186 | 0 | 0 | 0 | 0 |
| 21 | 2021-2022-2 | 387186 | 115456 | 387186 | 0 | 0 | 0 | 0 |
| 22 | 2022-2023-1 | 394930 | 71091 | 394930 | 0 | 0 | 0 | 0 |
| 23 | 2022-2023-2 | 394930 | 23697 | 394930 | 0 | 0 | 0 | 0 |
| | **Total:** | **8252435** | **2821599** | **8252435** | **991593** | **0** | **0** | **0** |

గౌరవ హై కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము సర్దుబాటు చేయవలసియున్న పెనాల్టీ మొత్తము రూ.9,91,593/- లు ఈ దిగువ స్టేట్మెంట్-2 క్రింద చూపటమైనది.

**స్టేట్మెంట్ - 2**

| Sl. No. | Period | Demand | | Collection | | Balance | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | Tax | Late Payment Penalty | Tax | Late Payment Penalty | Tax | Late Payment Penalty | Total due |
| 1 | 2023-2024-1 | 402829 | 185311 | 402829 | 0 | 0 | 0 | 0 |
| 2 | 2023-2024-2 | 402829 | 136969 | 402829 | 0 | 0 | 0 | 0 |
| 3 | 2024-2025-1 | 410886 | 90398 | 185935 | 0 | 224951 | 0 | 224951 |
| 4 | 2024-2025-2 | 410886 | 41090 | 0 | 0 | 410886 | 0 | 410886 |
| 5 | 2025-2026-1 | 419104 | 0 | 0 | 0 | 419104 | 0 | 419104 |
| 6 | 2025-2026-2 | 419104 | 0 | 0 | 0 | 419104 | 0 | 419104 |
| | **Total** | **2465638** | **453768** | **991593** | **0** | **1474045** | **0** | **1474045** |

గౌరవ హైకోర్టు వారి ఉత్తర్వులను అమలుపరచు విషయములో, సదరు అసెస్సీదారుడు జరిమానా రూపములో చెల్లించిన రూ.9,91,593/- మొత్తాన్ని, అసెస్సీదారుడు సదరు ఆస్థికి చెల్లించవలసిన ఆస్థి పన్ను బకాయిలకు 2023-2024/1 నుండి 2024-2025/1 అర్ధ సంవత్సరం వరకు సర్దుబాటు చేయుటకు మరియు 2024-2025/1 నుండి 2025-2026/2 వరకు చెల్లించవలసిన బకాయిలు రూ.14,74,045/-లు వెంటనే చెల్లించు షరతుపై మరియు లేట్ పేమెంట్ పెనాల్టీ గా 2023-2024/1 నుండి 2024-2025/2 వరకు జనరేట్ అయిన మొత్తము రూ.4,53,768/-ను write off చేయుటకు స్టాండింగ్ కమిటీ వారి నిర్ణయము కొరకు వ్రాయబడిన ఆఫీస్ సూచనను చదవటమైనది.
(Rc.AC-II/A6-104726/2024)

23/237- విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలోని వెహికల్ డిపో నందు అవుట్ సోర్సింగ్ క్లీనరు (APCOS) గా పనిచేయుచున్న శ్రీ నామతోటి రాంబాబు, APCOS ID:105716545 వారు ది.06-09-2025న అనారోగ్యము కారణముగా మరణించినారు.

శ్రీమతి నామతోటి హారిక, W/o.నామతోటి రాంబాబు గారు తన భర్త విజయావాడ నగరపాలక సంస్థ, వెహికల్ డిపో నందు అవుట్ సోర్సింగ్ క్లీనరు గా పనిచేయుచూ అనారోగ్య కారణముగా మరణించినారు, తమకు 14 సంవత్సరముల వయస్సు గల ఒక కుమారుడు మరియు 09 సంవత్సరముల వయస్సు గల ఒక కుమార్తె కలరని తెలుపుచూ, మానవతా ధృక్పదంతో నష్ట పరిహారము (ఎక్స్ గ్రేషియా) క్రింద రూ.2,00,000/-లు మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారి ఉత్తర్వులు G.O.Ms.No.25 (FINANCE (HR.I-Plg. & Policy Dt.18-02-2019 ప్రకారము ఎవరైనా కాంట్రాక్టు మరియు అవుట్ సోర్సింగ్ ఉద్యోగి సర్వీసులో ఉండగా మరణించిన రూ.2,00,000/-లు (రెండు లక్షలు రూపాయలు) నష్ట పరిహారము (ఎక్స్ గ్రేషియా) గా చెల్లించవచ్చునని తెలిపియున్నారు.

కావున, సదరు ప్రభుత్వము వారి ఉత్తర్వులు ప్రకారము రూ.2,00,000/లు (రెండు లక్షలు రూపాయలు) నష్ట పరిహారము (ఎక్స్ గ్రేషియా)ను శ్రీమతి నామతోటి హారిక, W/o.నామతోటి రాంబాబు గారికి జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుటకు గాను గౌరవ స్థాయి సంఘము వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
( ఆర్.సి.వి2-117307/2025)

24/238- విజయవాడ నగర పాలక సంస్థ మెయిన్ ఆఫీస్ ప్రాంగణంలో గతంలో ఆగిపోయిన C+G+9 కొత్త కార్యాలయ భవనం నిర్మాణపు పని కొరకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారు, G.O. Rt.No.03, MA & UD (బడ్జెట్) విభాగం, Dt.02-01-2020 ద్వారా రూ.50.96 కోట్లకు మంజూరు చేయబడిన 20 పనులలో Sl.No.7 గా సదరు పనికి రూ.8,00,00,000/- మొత్తానికి మంజూరు చేయబడినది.

ఈ పనిని 5వ టెండర్ కాల్‌లో విజయవాడలోని మెస్సర్స్, సీతారామ్ & కో వారికి రూ.7,25,78,923/- @ 4.50% అదనపు మొత్తానికి రివర్స్ టెండర్ కం ఆక్షన్ ప్రక్రియ ద్వారా అప్పగించడమైనది. సదరు పనికి, ది.08-12-2020న కాంట్రాక్టు ఏజెన్సీ వారికి టెండర్ అంగీకార పత్రం (LoA) జారీ చేయుట జరిగినది. తదుపరి, 16-12-2020 తేదీన 12 నెలల కాలపరిమితితో అగ్రిమెంట్ (Agreement No.CE/38/2020-2021) కూడా పూర్తి చేయడమైనది.

అగ్రిమెంట్ ప్రకారం, కాంట్రాక్టు ఏజెన్సీ వారు ఈ క్రింది పనులు చేపట్ట వలసి వున్నది.
1. VRCC ఫ్రేమ్డ్ నిర్మాణం అంటే, 2వ అంతస్తు నుండి 8వ అంతస్తు వరకు పిల్లర్లు, బీమ్‌లు & స్లాబ్‌లు పోయుట.
2. ఫ్లైయాష్ సిమెంట్ సాలిడ్ బ్లాక్‌లతో గోడలు కట్టుట.

పై ప్రకారం, కాంట్రాక్టు ఏజెన్సీ వారు ది.23-12-2020న పనిని ప్రారంభించి 2వ అంతస్తు వరకు పిల్లర్లు మరియు స్లాబ్లు పూర్తి చేయడ మైనది. ఈ పనికి సంబంధించి 1వ పార్ట్ బిల్లును రూ.56,89,132/- తయారు చేసి ఆమోదం కొరకు పంపడమైనది. సదరు ది.13-07-2021న CFMS

ID 741100 – 2022 ద్వారా CFMS పోర్టల్‌లో అప్‌లోడ్ చేయడమైనది. కానీ ప్రభుత్వం వారు మంజూరు ప్రకారం గ్రాంట్ విడుదల చేయని కారణంగా బిల్ చెల్లింపు జరగలేదు.

ఈలోగా, కాంట్రాక్టు ఏజెన్సీ 3వ అంతస్తుకు సంబంధించిన పిల్లర్లు మరియు స్లాబ్ పనులను కూడా పూర్తి చేయట జరిగినది. పూర్తి అయిన పనికి, 2వ & పార్ట్ బిల్లును రూ.1,45,77,374/- కు తయారు చేసి ది.17-06-2022న CFMS ID 878402 – 2022 ద్వారా CFMS పోర్టల్ లో బిల్లును కూడా అప్‌లోడ్ చేయడమైనది.

ఈ దశలో, బిల్లుల చెల్లింపులు జరగని కారణంగా కాంట్రాక్టు ఏజెన్సీ సెప్టెంబర్ 2021 నుండి తదుపరి పనిని నిలిపివేయుట జరిగినది. ఈ పరిస్థితులలో, కాంట్రాక్ట్ ఏజెన్సీ ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించి, తమ బకాయి చెల్లింపులను విడుదల చేయాలని ది.10-08-2022న W.P No.25092 of 2022 ద్వారా రిట్ పిటిషన్ దాఖలు చేయడమైనది. దీనికి ప్రతిస్పందనగా, ఇతర చట్టపరమైన అడ్డంకులు లేని పక్షంలో, పిటిషనర్‌కు చెల్లించాల్సిన మొత్తాన్ని ఎనిమిది (8) వారాల వ్యవధిలో విడుదల చేయాలని ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శిని ఆదేశిస్తూ గౌరవనీయ హైకోర్టు రిట్ పిటిషన్‌ను డిస్పోజ్ చేయడమైనది.

ఇట్టి స్థితిలో, రూ.1,38,00,000/- విలువైన 2వ పార్ట్ బిల్లు మార్చి 6, 2023న చెల్లించడమైనది మరియు రూ.33,75,000/- విలువైన 1వ పార్ట్ బిల్లును ఏప్రిల్ 24, 2023న చెల్లించడమైనది.

పైన పేర్కొన్న విషయాలను దృష్టిలో ఉంచుకుని, ఒప్పందం ప్రకారం మొత్తం పనిని 15-12-2021 నాటికి పూర్తి చేయవలసి వుండగా, ఆగస్టు 2021 చివరికి అనగా 1 సంవత్సరం 9 నెలలు గడిచే నాటికి పనిలో 24.85% పురోగతి సాధించి, బిల్లుల చెల్లింపులలో అసాధారణ జాప్యం కారణంగా పని నిలిచిపోవుట జరిగినది. ఈ పరిస్థితులలో, కాంట్రాక్ట్ ఏజెన్సీ ది.07-05-2022న వారి లేఖ ద్వారా అగ్రిమెంట్ ను ముగించి, చేసిన పని విలువకు తుది బిల్లును విడుదల చేయవలసినదిగా కోరడమైనది. ఆ లేఖ నందు లేబర్ మరియు మెటీరియల్స్ ఖర్చు అసాధారణంగా పెరిగినదని పేర్కొనడమైనది మరియు ఈ గ్రాంట్ కొరకు ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపు చేయలేదని తెలియజేయడమైనది.

ఈ స్థితిలో, కొంత కాలం గడచిన తరువాత, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆర్థిక శాఖ వారు U.O. Note No.2569644FMU0MISC/428/2024-FMU-TR-B, Dt.27.09.2024 నందు, అన్ని విభాగాలు ఈ క్రింది మార్గదర్శకాలు / సూచనలను పాటించాలని నిర్ణయించబడినది.

- 01-04-2024కి ముందు మంజూరు చేయబడిన, కానీ గ్రౌండ్ చేయని అన్ని పనులు వెంటనే రద్దు చేయవలెను.
- 01-04-2024 కి ముందు మంజూరు చేయబడిన EAP/NABARD/CSS మినహా అన్ని పనులు, ఒప్పంద విలువలో 25% కంటే తక్కువగా ఉన్న మరియు నమోదు చేయబడిన పని విలువను సురక్షితమైన దశలో ముగింపు చేయవలెను.

పైన పేర్కొన్న ప్రభుత్వం వారి మార్గదర్శకాలను దృష్టిలో ఉంచుకొని, ఈ పనికి సంబంధించిన అగ్రిమెంట్ ముగింపు కొరకు పని యొక్క ఆర్థిక వివరములను పరిశీలించగా, అవి ఈ క్రింది విధంగా ఉన్నవి.

- మంజూరు చేయబడిన అంచనా మొత్తం - రూ.800.00 లక్షలు
- ఒప్పంద మొత్తం - రూ.725.78 లక్షలు
- టెండర్ % - రూ.694.54 లక్షల (ECV కంటే 4.50% అదనం)
- పూర్తయిన పని విలువ – 180.68 లక్షలు.
- పూర్తయిన పని శాతం - 24.89%.

పై వివరముల ప్రకారం అగ్రిమెంట్ ముగింపునకు అవకాశము వున్న దృష్ట్యా, మరియు కాంట్రాక్ట్ ఏజెన్సీ వారి ది.25-03-2025న తదుపరి లేఖ ద్వారా అగ్రిమెంట్ ముగింపునకు అభ్యర్థించగా, అగ్రిమెంట్ ముగించుటకు అవసరమైన ఉత్తర్వులను వీలైనంత త్వరగా జారీ

చేయవలెనని ఈ కార్యాలయపు Lr. No. Rc.EEPD2 – 113229/2020, Dt.17-04-2025 నందు రాష్ట్ర ప్రభుత్వమును కోరడమైనది.

తదుపరి, Principal Secretary to Government, Municipal Administration & Urban Development Department వారు Memo No.956178/Bud/2019, Dated.01-08-2025 నందు రూ.50.96 కోట్లకు సంబంధించిన హెడ్ ఆఫ్ ఎకౌంటు కు సంబంధించి Budget Estimates 2025-26 లో కేటాయింపులు చేయలేదని మరియు ఎటువంటి అదనపు నిధులను మంజూరు చేయుట సాధ్యం కానందున, VMC జనరల్ ఫండ్ ద్వారా ఖర్చును భరించాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్‌ను కోరడమైనది. ఈ మెమో ఆర్థిక శాఖ సమ్మతితో వారి U.O.Note.No.FIN01-FMU0ASD/278/2019, తేదీ: 31.07.2025 (1009523) జారీ చేయడమైనదని తెలియజేయడమైనది.

కావున, విజయవాడ నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయం నందలి C+G+9 కొత్త కార్యాలయ భవనం నిర్మాణపు పనికి సంబంధించిన అగ్రిమెంట్ (Agreement No.CE/38/2020-2021) ను ముందస్తుగా ముగించుటకు ప్రభుత్వము వారి ద్వారా పొందిన అనుమతిని స్థాయీ సంఘం వారికి తెలియ జేయుచూ మరియు సదరు పనికి సంబంధించిన ఫైనల్ బిల్ రూ.16,51,254/- మరియు డిపాజిట్ రూ.20,00,000/- చెల్లింపునకు అవసరమగు నిధులు నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి వెచ్చించుటకు స్థాయీ సంఘం వారి ఆమోదం కొరకు ఉంచడమైనది.
(Rc.EE3 – 113229/2020)

25/239- విజయవాడ నగరపాలక సంస్థ నగర పౌరుల సమస్యలను పరిష్కరించు క్రమములో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకొని సమస్యను త్వరితగతిలో పరిష్కరించుటకు అవసరమగు అన్ని చర్యలను తీసుకొనుట జరుగుచున్నది. విజయవాడ నగరపాలక సంస్థ నందు గతములోనే కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయుట జరిగినది. ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నగరములోని అనేక కార్యక్రమాలను మానిటర్ చేయుట, సమస్యలను గుర్తించుట జరుగుచున్నది. ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్ నందు సోషల్ మీడియా అనగా వాట్స్ అప్, టెలిగ్రాం, ఫేస్ బుక్ మొదలగు సాధనముల ద్వారా వచ్చు సమస్యలను సంబంధిత అధికారులకు చేరవేసి సమస్యను త్వరితగతిన పరిష్కరించుట జరుగుచున్నది. కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఈ క్రింది పనులను మానిటర్ చేయుట జరుగుచున్నది.

1) సోషల్ మీడియా (వాట్స్ అప్, టెలిగ్రాం, ఫేస్ బుక్, టెలిగ్రాం) ద్వారా వచ్చు సమస్యలను సంబందిత అధికారులకు చేరవేయుట మరియు మానిటర్ చేయుట
2) Web crawler ద్వారా వచ్చు నగర పాలక సంస్థ పై వచ్చు వార్తలను గుర్తించుట
3) CC కెమెరాలు మరియు డ్రోన్ కెమెరాల చిత్రాలను మరియు వీడియో లను మానిటర్ చేయుట
4) సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, వాటర్ ట్యాంకర్ వాహనముల ట్రాకింగ్ చేయుట.
5) డాష్ బోర్డును అప్డేట్ చేయుట
6) PGRS, 103, గ్రీవెన్స్ లు, SLA ల పరిష్కారము లకు సంబంధిత అధికారులతో మానిటర్ చేయుట
7) అనేక ప్రాజెక్ట్ లకు సంబంధించి ప్రగతిని మానిటర్ చేయుట
8) వాతావరణ పరిస్థితులను మానిటర్ చేయుట
9) ట్రాఫిక్ మేనేజ్మెంట్

దీని నిమిత్తము SCR No.SC/2022-2023/213, Dt.18-03-2023 నందు స్థాయీ సంఘం వారి ఆమోదముతో ఈ క్రింది సిబ్బంది సేవలను కమాండ్ కంట్రోల్ సెంటర్ నందు అవుట్ సోర్సింగ్ పద్ధతిలో వినియోగించుకొనుట జరుగుచున్నది.

| | | | |
|---|---|---|---|
| 1) | టీం లీడర్స్ | -- | 2 |
| 2) | టెక్నికల్ ఆపరేటర్లు | -- | 2 |
| 3) | నెట్ వర్క్ ఇంజనీర్ | -- | 1 |

పై సిబ్బంది సేవలను వినియోగించుకొనుట ద్వారా నగరపాలక సంస్థ, నగర ప్రజల సమస్యలను పరిష్కరించుటలోను, అభివృద్ధి పనులను సమీక్షించుటలోను పురోగతిని సాధించడమైనది. ఈ కాంట్రాక్ట్ కాల పరిమితి ముగియనున్న దృష్ట్యా, కొత్త టెండర్లు పిలిచి సిబ్బందిని కొనసాగించ వలసి యున్నది.

ఇట్టి పరిస్థితులలో, ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్ తగు సిబ్బందితో నిర్వహణ కొనసాగించుటకు గతంలో మాదిరి గానే 5గురు సిబ్బందితో నిర్వహణ కొరకు నెలవారి జాబ్ పద్ధతి పై ఒక సంవత్సర కాలమునకు టెండర్ల ద్వారా ఏజెన్సీను ఏర్పాటు చేయుటకు ప్రతిపాదించడమైనది. దీనికి అవసరమగు రూ.23.50 లక్షలకు ఈ క్రింది విధముగా అంచనాలను తయారు చేయడ మైనది.

| | |
|---|---|
| కమాండ్ కంట్రోల్ సెంటర్ తగు సిబ్బందితో పనిచేయుటకు మరియు నిర్వహణకు (నెల వారీ జాబ్) - 12 నెలలు x 1,57,900 (సిబ్బంది ప్రస్తుత నెలవారీ జీతము నకు అంచనాలను తయారు చేయడ మైనది) | 18,94,800 |
| కాంట్రాక్టర్ ప్రాఫిట్ @ 5% (టెండర్ అదనపు ప్రీమియం మరియు ఇతర కాంటిన్జెట్ చార్జీల కొరకు) | 94,740 |
| GST @ 18% (36,45,600 + 1,82,280) | 3,58,117 |
| L.S. ప్రొవిజన్ | 2,343 |
| **మొత్తము =** | **23,50,000** |

కావున, నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నగర ప్రజల సమస్యలు సత్వర పరిష్కారమునకు మరియు అభివృద్ధి పనులను సమీక్షించుటకు ఒక సంవత్సర కాలమునకు అవసరమగు ఖర్చు రూ.23.50 లక్షల రూపాయలను నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి ఖర్చు చేయు నిమిత్తం ఆమోదము కొరకు స్థాయీ సంఘం వారి ముదుంచడమైనది.
(Rc.E9-105379/2023)

26/240- విజయవాడ నగర పాలక సంస్థ నందు డా. సి.హెచ్ బాబు శ్రీనివాసన్, ఆయుర్వేదిక్ మెడికల్ ఆఫీసర్ గారు ది.31-12-2025న పదవి విరమణ చేయుచున్నారు. విజయవాడ నగరపాలక సంస్థ ప్రజారోగ్య శాఖ యందు స్వచ్చ సర్వేక్షణ్ మరియు ఇతర ప్రజారోగ్య కార్యక్రమములు పర్యవేక్షించుటకు గాను డా.సి.హెచ్.బాబు శ్రీనివాసన్ గారి సేవలు అవసరమైయున్నందున వీరిని కాంట్రాక్టు పద్ధతిపై ఒక సంవత్సరము కాలము పాటు వారి సేవలను వినియోగించుటకు గాను మరియు వీరికి గౌరవ వేతనం క్రింద నెలకు రూ.37,100/- చొప్పున అందుకు గాను సంవత్సరమునకు అగు వ్యయము రూ.4,45,200/-లు మంజూరు చేయవలసినది గాను మరియు సదరు వ్యయము నగర పాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి చెల్లిచంటకు గాను సదరు విషయముపై తగు నిర్ణయము తీసుకునుటకు గాను స్థాయి సంఘము వారికి వ్రాయాబడిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.F1-119777/2025)

27/241- విజయవాడ నగరపాలక సంస్థ, ఉద్యానవన శాఖ డిప్యూటీ డైరెక్టర్ తెలిపిన సమాచారము మేరకు, నగరములో వివిధ ప్రదేశములలో పార్కులు ఉద్యానవన శాఖవారు సుందరముగా నిర్వహించుచున్నారు. VMC పరిమితుల్లో రాజీవ్ గాంధీ పార్క్ మరియు ఇతర ముఖ్యమైన పార్కులు సురక్షితమైన వాతావరణం మరియు రక్షణను నిర్వహించడానికి సెక్యూరిటీ గార్డులుగా కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేయడానికి నియమించుకోవాలని కోరింది.

సదరు సెక్యూరిటీ గార్డులు నిరంతరము పార్కులను, పార్కు ప్రాంగణానికి భద్రతా సేవలను అందించడం కొరకు 18 మంది సిబ్బందిని 12 నెలల కాలము వరకు వారి యొక్క సేవలను వినియోగించు కొనుటకు గాను వేతనములను చెల్లించుటకు అంచనాలను ఈ క్రింది విధముగా తయారు చేయడమైనది.

| క్రమ సంఖ్య | విషయము | పరిమాణం | నిర్ణయించబడిన వేతనం ఒక షిఫ్ట్/రోజు. రూ. / ఒకరికి | అంచనా మొత్తము రూ. |
|---|---|---|---|---|
| 1 | VMC రాజీవ్ గాంధీ పార్క్ మరియు ఇతర ముఖ్యమైన పార్కులు సురక్షితమైన వాతావరణం మరియు రక్షణను నిర్వహించడానికి సెక్యూరిటీ గార్డులుగా కాంట్రాక్ట్ పద్ధతిలో భద్రతా నిర్వహణ కొరకు సెక్యూరిటీ గార్డ్లు డిపార్ట్‌మెంట్ అధికారుల సూచనల మేరకు (18 మంది X 12 నెలలు x 30 రోజులు x రోజుకు / ఒక షిఫ్ట్ కు రూ. 595/- ఒకరికి ) | 6480 | 595.00 | 38,55,600.00 |
| | | | | 38,55,600.00 |
| | | | అదనము ESI @ 3.25% | 1,25,307.00 |
| | | | అదనము EPF @ 13.00% | 5,01,228.00 |
| | | | | 44,82,135.00 |
| | | | మొత్తము | 44,83,000.00 |

కావున పైన పేర్కనబడిన VMC పరిమితుల్లో రాజీవ్ గాంధీ పార్క్ మరియు ఇతర ముఖ్యమైన పార్కులు సురక్షితమైన వాతావరణం మరియు రక్షణను నిర్వహణ కొరకు 18 మంది సెక్యూరిటీ గార్డ్లు 12 నెలలు పాటు వీరి సేవలు వినియోగించుటకు, వేతనము చెల్లించుటకు అనుమతిని కోరుతూ, పైన పేర్కొనిన అంచనా వ్యయం రూ.44,83,000/- మంజూరు చేయుటకు మరియు సదరు మొత్తమును విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి చెల్లించుటకు గాను స్థాయి సంఘము వారి ఆమోదం కోరుచూ ఆ మేరకు టెండర్లు పిలుచుటకు గాను ఆమోదము కోరడమైనది.
(ఆర్ సి. వి1-119212/2025)

28/242- స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా స్వీపింగ్ మెషీన్లు వాహనాలను విజయవాడ నగరపాలక సంస్థ కు కేటాయించి సరఫరా చేశారు. స్వీపింగ్ యంత్రాలను ఉపయోగించి ప్రధాన రహదారులు మరియు చుట్టుపక్కల రహదారులను శుభ్రపరుచుట జరుగుచున్నది. స్వీపింగ్ మెషీన్ వాహనాల ఆపరేషన్ & నిర్వహణ కొరకు టెండర్లు పిలవడం జరిగినది మరియు కేటాయించిన పనుల యొక్క కాంట్రాక్ట్ కాలం ముగిసినది. నగరపాలక సంస్థ లోని సర్కిల్ - I, II & III ప్రాంతాలలో మరియు బందర్ రోడ్ మరియు ఏలూరు రోడ్లలో శుభ్రమైన, చక్కని రహదారులను నిర్వహించడం కొరకు స్వీపింగ్ మెషీన్లు వాహనములు అవసరమున్నందున అధికారులు స్వీపింగ్ మెషీన్ వాహనాల ఆపరేషన్ & నిర్వహణ కొరకు టెండర్లు పిలవలసినదిగా ఆదేశాలు ఇచ్చియున్నారు.

ఇందుమూలముగా అధికారుల ఆదేశాల మేరకు తదుపరి నిర్వహణ కోసం 12 నెలలు కాలానికి 2 నెం.ల రైడ్ ఆన్ స్వీపింగ్ మెషీన్లు వాహనాల ఆపరేషన్ & నిర్వహణ కొరకు మునుపటి రేటు ఆధారంగా అంచనా ఈ క్రింది విధముగా తయారు చేయడమైనది.

| **క్రమ సంఖ్య** | **పని వివరములు** | **అంచనా మొత్తము** |
|---|---|---|
| 1 | డీజిల్, డ్రైవర్ కమ్ ఆపరేటర్, విడిభాగాలు మరియు వినియోగ వస్తువులు (డీజిల్, కందెనలు, ఛానల్ బ్రష్‌లు, సెంటర్ బ్రష్‌లు, రబ్బరు ఫ్లాప్‌లు, సీల్ కిట్లు, డస్ట్ ఫిల్టర్లు, హైడ్రాలిక్ మోటార్లు & ఇంజిన్ మెయింట్) సహా రైడ్-ఆన్ టైప్ రోడ్ స్వీపింగ్ యంత్రాల ఆపరేషన్ & నిర్వహణ.<br>ఎ) స్వీపింగ్ చేయవలసిన గంటలు: (ప్రతి షిఫ్ట్ = 9 గంటలు అంటే 8 పని గంటలు మరియు 1 గంట విరామం). | **42,62,400.00** |

| | | |
|---|---|---|
| | బి) డిపార్ట్‌మెంటల్ అధికారుల ఆదేశాల మేరకు అత్యవసర పరిస్థితుల దృష్ట్యా స్వీపింగ్ మెషీన్ ఎప్పుడైనా 8 గంటల షిఫ్ట్ కంటే ఎక్కువ సమయము స్వీపింగ్ చేయ్యవలెను.<br>సి) అవసరమైతే యంత్రం 8 గంటలు మరియు సెలవులు కూడా పని చేయాలి.<br>d) పని గంటల ప్రాతిపదికన మాత్రమే చెల్లింపు ఇవ్వబడుతుంది.<br>ఇ) డిపార్ట్‌మెంటల్ అధికారుల సమక్షములో ప్రతి 15 రోజులకు క్రమం తప్పకుండా బ్రష్‌ల మార్చవలెను.<br>ఎఫ్) GPS నిర్వహించబడాలి మరియు యంత్రాన్ని ప్రతి షిఫ్ట్ కు కనీసం 35 కి.మీ ఊడ్చవలెను.<br>సంబంధిత అధికారులు నిర్దేశించిన విధంగా స్వీపింగ్ మెషిన్ ద్వారా ధూళి / చెత్త సేకరణను నగరపాలక సంస్థ పరిధిలో నిర్దేశించిన పాయింట్‌లో పారవేయవలెను.<br>2 వాహనాలు x 8గంటలు రోజుకు x 30 రోజులు x 12 నెలలు x రూ.740/- లు ఒక గంటకు = రూ.42,62,400/- | |
| | **మొత్తము** | **42,62,400.00** |
| | **Or say** | **42,63,000.00** |

కావున విజయవాడ నగరపాలక సంస్థ లో Circle-I,II & III ప్రాంతాలలో 2 నెం.లు రైడ్ అన్ టైప్ రోడ్ స్వీపింగ్ మెషీన్లు 12 నెలల కాలానికి ఆపరేషన్ మరియు నిర్వహణ కొరకు టెండర్ పిలుచుటకు తయారుచేసిన అంచనా విలువ రూ.**42,63,000.00** పరిపాలన ఆమోదము కొరకు, నగరపాలక సంస్థ సాదారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు ఇ- ప్రొక్యూర్ మెంట్ పద్ధతి పై టెండర్లను పిలుచుటకు అనుమతిని కోరుతూ మరియు తయారు చేసిన ప్రియాంబులును ఆమోదము కొరకు స్థాయి సంఘము వారి ముందుంచడమైనది.
(Rc.V1-118850/2025)

29/243- స్వీపింగ్ మెషీన్లు వాహనాలను విజయవాడ నగరపాలక సంస్థ 15వ ఆర్థిక సంఘం నిదుల నుండి డివైడర్ మరియు రోడ్ మార్జిన్ల వద్ద దుమ్మును తొలగించడానికి 6.0 క్యూబిక్ వెహికల్ మౌంటెడ్ CNG ఆపరేటెడ్ సింగిల్ ఇంజిన్ రోడ్ వాక్యూమ్ స్వీపర్ మెషిన్లు కొనుగోలు చేయడం జరిగినది. స్వీపింగ్ మెషీన్ వాహనాల ఆపరేషన్ & నిర్వహణ కొరకు టెండర్లు పిలవడం జరిగినది మరియు కేటాయించిన పనుల యొక్క కాంట్రాక్ట్ కాలం ముగిసినది.

ఈ విషయంలో, పైన పేర్కొన్న అన్ని రోడ్లను చక్కగా, శుభ్రంగా మరియు పరిశుభ్రమైన రీతిలో నిర్వహించడానికి, టెండర్ వ్యవస్థ ద్వారా ఈ స్వీపింగ్ యంత్రాలకు ఆపరేషన్ & నిర్వహణ కొరకు టెండర్లు పిలవలసినదిగా ఆదేశాలు ఇచ్చినారు.

ఇందుమూలముగా అధికారుల ఆదేశాల మేరకు తదుపరి నిర్వహణ కోసం 12 నెలలు కాలానికి 2 నెం.ల 6.0 క్యూబిక్ వెహికల్ మౌంటెడ్ CNG ఆపరేటెడ్ సింగిల్ ఇంజిన్ రోడ్ వాక్యూమ్ స్వీపర్ మెషిన్లు వాహనాల ఆపరేషన్ & నిర్వహణ కొరకు మునుపటి రేటు ఆధారంగా అంచనా ఈ క్రింది విధముగా తయారు చేయడమైనది.

| **క్రమ సంఖ్య** | **పని వివరములు** | **అంచనా మొత్తము** |
|---|---|---|
| 1 | 6.0 క్యూబిక్ వెహికల్ మౌంటెడ్ CNG యొక్క ఆపరేషన్ మరియు నిర్వహణ, VMC లోని డివైడర్ మరియు రోడ్ మార్జిన్ల వద్ద దుమ్మును తొలగించడానికి రోడ్‌సైడ్ వాషింగ్ మరియు క్రిమిసంహారక స్ప్రేయర్‌తో కూడిన సింగిల్ ఇంజిన్ రోడ్ వాక్యూమ్ స్వీపర్ మెషిన్లను, డిపార్ట్‌మెంటల్ అధికారుల ఆదేశాల ప్రకారం.<br><br>2 వాహనాలు x 7 నెలలు (26 రోజులు/ఒక నెలకు) = 364 రోజులు లేదా షిఫ్టులు 1 గంట విరామం మినహా 1 షిఫ్ట్ 8 గంటలు = రూ.43,30,144/- | **43,30,144.00** |
| | **మొత్తము** | **43,30,144.00** |
| | **Or say** | **43,31,000.00** |

కావున విజయవాడ నగరపాలక సంస్థలో వివిధ ప్రాంతాలలో 2 నెం.లు 2 నెం.ల 6.0 క్యూబిక్ వెహికల్ మౌంటెడ్ CNG ఆపరేటెడ్ సింగిల్ ఇంజిన్ రోడ్ వాక్యూమ్ స్వీపర్ మెషిన్లు 12 నెలల కాలానికి ఆపరేషన్ మరియు నిర్వహణ కొరకు టెండర్ పిలుచుటకు తయారుచేసిన అంచనా విలువ రూ.43,31,000.00 పరిపాలన ఆమోదము కొరకు, నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు ఇ-ప్రోక్యూర్ మెంట్ పద్ధతి పై టెండర్లను పిలుచుటకు అనుమతిని కోరుతూ మరియు తయారు చేసిన ప్రియాంబులును ఆమోదము కొరకు స్థాయి సంఘము వారి ముందుంచడమైనది.
(Rc.V1-118847/2025)

30/244- విజయవాడ నగరపాలక సంస్థ హార్టికల్చర్ విభాగం, నగరంలోని ట్రాఫిక్ ప్రాంతాలలో గల ఐలాండ్లు, సెంట్రల్ డివైడర్లు మొదలైన వాటికి క్రమం తప్పకుండా నీటిని అందించుటకు, సర్కిల్-I, II & III పరిధిలో పచ్చదనం నిర్వహణ కోసం అద్దె ప్రాతిపదికన వాటర్ ట్యాంకర్లను వినియోగిస్తున్నది. ప్రస్తుతం ఉన్న అద్దె వాటర్ ట్యాంకర్ల కాలపరిమితి ముగియడంతో, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ వారు హార్టికల్చర్ విభాగంలో పచ్చదనం యొక్క నిర్వహణకు 11 నెం.లు వాటర్ ట్యాంకర్లను రెండు నెలల కాలానికి వినియోగించుటకు టెండర్లు కోరియున్నారు.

ఇందు మూలముగా అధికారుల ఆదేశాల మేరకు విజయవాడ నగరపాలక సంస్థ హార్టికల్చర్ విభాగమునకు అద్దె ప్రాతిపదికన 11 నెం.లు వాటర్ ట్యాంకర్లను రెండు నెలల కాలానికి వినియోగించుటకు అంచనా రూ.19,95,840/-లు తయారు చేయడమైనది. ఈ అంచనా ప్రకారము టెండర్లను పిలుచుట జరిగినది. మొదటి కాల్ నందు బిడ్డర్లు ఎవరు పాల్గొనలేదు. తదుపరి రెండవ కాల్ పిలువగా ఒక్క బిడ్డర్ మాత్రమే టెండర్ నందు పాల్గొనియున్నారు. ప్రతిస్పందించిన బిడ్డర్ యొక్క ధర బిడ్ తెరవబడింది మరియు వివరాలు క్రింద ఇక్కడ అందించబడ్డాయి.

| Sl. No. | Name of the bidder | Estimate Contract Value (in Rs.) | Tender Contract Value (in Rs.) | Percentage (Less or Excess) |
|---|---|---|---|---|
| 1 | Sri Ch.Rambabu, Vijayawada. | 19,95,840.00 | 20,93,436.58 | 4.89% Excess |

పై తెలుపబడిన వివరముల ప్రకారము రెండవ కాల్ టెండర్‌లో అంచనా (ECV) కంటే 4.89% అదనపు ధరకు కాంట్రాక్టర్ శ్రీ సి. హెచ్.రాంబాబు, విజయవాడ వారు బిడ్ కోడ్ చేసినారు. అదనముగా కోడ్ చేసిన ధర రూ.97,597/-లు.

కావున రెండు నెలల కాలపరిమితికి అద్దె ప్రాతిపదికన హార్టికల్చర్ విభాగంలో పచ్చదనం యొక్క నిర్వహణకు 11 నెం.లు వాటర్ ట్యాంకర్లకు 4.89% అధికంగా రూ.97,597/-లు అదనపు టెండర్ ప్రీమియంతో మొత్తం రూ. 20,93,436.58 విలువ గల టెండర్ ను పరిపాలన ఆమోదము కొరకు మరియు నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు గాను స్థాయి సంఘము వారి ముందు ఉంచిన ఆఫీస్ వారి సూచనను చదవటమైనది.
(Rc.V1-117855/2025)

31/245- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం 57 వ డివిజన్ ఆర్.ఆర్. పేట లోని వేంకటేశ్వర స్వామి గుడి పరిసర ప్రాంతలలో అంతర్గత రోడ్లు కచ్చా రోడ్లు అయి ఉండుట వలన, ఇటీవల వచ్చిన బుడమేరు వరదల వలన సదరు కచ్చా రోడ్లు పూర్తిగా పాడై పోయి ప్రజలు మరియు వాహనములు వెళ్ళుటకు ఇబ్బందిగా ఉన్నది కావున సదరు పాడైపోయిన రోడ్లు WMM లేదా GSB రోడ్లు వేయమని సదరు ప్రాంత నివాసులు కోరి యున్నారు.

సదరు పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనికి గాను 2024-25 SSR ను అనుసరించి రూ.41.42 లక్షలకు ఖర్చు అంచనా వేయబడినది.

| S. No. | ప్రతిపాదిత పని పేరు | అంచనా విలువ (రూ. లక్షలు ) |
|---|---|---|
| 1. | Formation of Roads With GSB & WMM to Venkateswara Swamy Temple Internal Roads in New RR Peta In 57th Division | 41.42 |

అధికారులు పరిశీలించి ప్రాధాన్యత ప్రాతిపదికపై వెనువెంటనే సదరు రోడ్లను పునరుద్ధించి ప్రజలకు తిరిగి రవాణా సౌకర్యమును కల్పించుటకు మౌఖిక ఆదేశములు జారీ చేసినారు.కావున సదరు పనిని అత్యవసరముగా చేపట్టవలసిన దృష్ట్యా గౌరవ మేయర్ గారి ముందస్తు అనుమతి తీసుకొని వి.యం.సి. సాధారణ నిధుల నుండి పరిపాలన మంజూరు చేసిన పనిని టెండర్లు పిలిచి పని జరుగుచున్నది. కావున సదరు పనిని చేపట్టుటకు టెండర్లు పిలిచిన విధానమును రాటిపై చేయుటకు ప్రస్తుత స్టాండింగ్ కమిటీ కి ప్రతిపాదించుటకు కోరడమైనది.
(Rc.No.118298/2024)

32/246- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం 64వ డివిజన్ లోని జర్నలిస్ట్ కాలనీ మరియు గీతాంజలి స్కూల్ వెనుక ఉన్న పరిసర ప్రాంతాలలో అంతర్గత రోడ్లు కచ్చా రోడ్లు అయి ఉండుట వలన, ఇటీవల వచ్చిన బుడమేరు వరదల వలన సదరు కచ్చా రోడ్లు పూర్తిగా పాడై పోయి ప్రజలు మరియు వాహనాలు వెళ్ళుటకు ఇబ్బందిగా ఉన్నది కావున సదరు పాడైపోయిన రోడ్లు WMM లేదా GSB రోడ్లు వేయమని సదరు ప్రాంత నివాసులు కోరి యున్నారు.

సదరు పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనికి గాను 2024-25 SSR ను అనుసరించి రూ 49.88 లక్షలకు ఖర్చు అంచనా వేయబడినది.

| S. No. | ప్రతిపాదిత పని పేరు | అంచనా విలువ (రూ . లక్షలు ) |
|---|---|---|
| 1. | Formation of Roads With GSB & WMM to Journalist Colony & Geetanjali School Backside Internal Roads in Kandrika 64th Division. | 49.88 |

అధికారులు పరిశీలించి ప్రాధాన్యత ప్రాతిపదికపై వెనువెంటనే సదరు రోడ్లను పునరుద్ధరించి ప్రజలకు తిరిగి రవాణా సౌకర్యమును కల్పించుటకు మౌఖిక ఆదేశములు జారీ చేసినారు.కావున సదరు పనిని అత్యవసరముగా చేపట్టవలసిన దృష్ట్యా గౌరవ మేయర్ గారి ముందస్తు అనుమతి తీసుకొని వి.యం.సి. సాధారణ నిధుల నుండి పరిపాలన మంజూరు చేసిన పనిని టెండర్లు పిలిచి పని జరుగుచున్నది. కావున సదరు పనిని చేపట్టుటకు టెండర్లు పిలిచిన విధానమును రాటిపై చేయుటకు ప్రస్తుత స్టాండింగ్ కమిటీ కి ప్రతిపాదించుటకు కోరడమైనది.
(Rc.No.118279/2024)

33/247- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం 63 వ డివిజన్ వుడా కాలనీలోని ఇన్నోవేటివ్ ప్రింటర్స్ పక్క రోడ్డు పరిసర ప్రాంతాలలో అంతర్గత రోడ్లు కచ్చా రోడ్లు అయి ఉండుట వలన, ఇటీవల వచ్చిన బుడమేరు వరదల వలన సదరు కచ్చా రోడ్లు పూర్తిగా పాడై పోయి ప్రజలు మరియు వాహనాలు వెళ్ళుటకు ఇబ్బందిగా ఉన్నది కావున సదరు పాడైపోయిన రోడ్లు WMM లేదా GSB రోడ్లు వేయమని సదరు ప్రాంత నివాసులు కోరి యున్నారు.

సదరు పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనికి గాను 2024-25 SSR ను అనుసరించి రూ 49.99 లక్షలకు ఖర్చు అంచనా వేయబడినది.

| S. No. | ప్రతిపాదిత పని పేరు | అంచనా విలువ (రూ . లక్షలు ) |
|---|---|---|
| 1. | Formation of Roads With GSB & WMM to Innovative Printers Beside Internal Roads in UDA Colony 63rd Division. | 49.99 |

అధికారులు పరిశీలించి ప్రాధాన్యత ప్రాతిపదికపై వెనువెంటనే సదరు రోడ్లను పునరుద్ధరించి ప్రజలకు తిరిగి రవాణా సౌకర్యమును కల్పించుటకు మౌఖిక ఆదేశములు జారీ చేసినారు.కావున సదరు పనిని అత్యవసరముగా చేపట్టవలసిన దృష్ట్యా గౌరవ మేయర్ గారి ముందస్తు అనుమతి తీసుకొని వి.యం.సి. సాధారణ నిధుల నుండి పరిపాలన మంజూరు చేసిన పనిని టెండర్లు పిలిచి పని అయినది. కావున సదరు పనిని చేపట్టుటకు టెండర్లు పిలిచిన విధానమును ర్యాటిఫై చేయుటకు ప్రస్తుత స్టాండింగ్ కమిటీ కి ప్రతిపాదించుటకు కోరడమైనది.
(Rc.No.118294/2024)

34/248- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం 63 వ డివిజన్ ఎల్ ఐ జి మరియు ఈ డబ్ల్యూ ఎస్ కాలనీ పరిసర ప్రాంతాలలో అంతర్గత రోడ్లు కచ్చా రోడ్లు అయి ఉండుట వలన, ఇటీవల వచ్చిన బుడమేరు వరదల వలన సదరు కచ్చా రోడ్లు పూర్తిగా పాడై పోయి ప్రజలు మరియు వాహనాలు వెళ్ళుటకు ఇబ్బందిగా ఉన్నది కావున సదరు పాడైపోయిన రోడ్లు WMM లేదా GSB రోడ్లు వేయమని సదరు ప్రాంత నివాసులు కోరి యున్నారు.

సదరు పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనికి గాను 2024-25 SSR ను అనుసరించి రూ 36.28 లక్షలకు ఖర్చు అంచనా వేయబడినది.

| S. No. | ప్రతిపాదిత పని పేరు | అంచనా విలువ (రూ . లక్షలు ) |
|---|---|---|
| 1. | Formation of Roads With GSB & WMM to Internal Roads in LIG & EWS Colony in 63rd Division. | 36.28 |

అధికారులు పరిశీలించి ప్రాధాన్యత ప్రాతిపదికపై వెనువెంటనే సదరు రోడ్లను పునరుద్ధరించి ప్రజలకు తిరిగి రవాణా సౌకర్యమును కల్పించుటకు మౌఖిక ఆదేశములు జారీ చేసినారు.కావున సదరు పనిని అత్యవసరముగా చేపట్టవలసిన దృష్ట్యా గౌరవ మేయర్ గారి ముందస్తు అనుమతి తీసుకొని వి.యం.సి. సాధారణ నిధుల నుండి పరిపాలన మంజూరు చేసిన పనిని టెండర్లు పిలిచి పని పూర్తి అయినది. కావున సదరు పనిని చేపట్టుటకు టెండర్లు పిలిచిన విధానమును ర్యాటిఫై చేయుటకు ప్రస్తుత స్టాండింగ్ కమిటీ కి ప్రతిపాదించుటకు కోరడమైనది.
(Rc.No.118273/2024)

35/249- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం 64వ డివిజన్ కండ్రిక జంక్షన్దగ్గరలో ఉన్న పెనూయేలు గాస్పెల్ చర్చి ఎదురు ప్రాంతాలలో అంతర్గత రోడ్లు కచ్చా రోడ్లు అయి ఉండుట వలన, ఇటీవల వచ్చిన బుడమేరు వరదల వలన సదరు కచ్చా రోడ్లు పూర్తిగా పాడై పోయి ప్రజలు మరియు వాహనాలు వెళ్ళుటకు ఇబ్బందిగా ఉన్నది కావున సదరు పాడైపోయిన రోడ్లు WMM లేదా GSB రోడ్లు వేయమని సదరు ప్రాంత నివాసులు కోరి యున్నారు.

సదరు పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనికి గాను 2024-25 SSR ను అనుసరించి రూ 24.63 లక్షలకు ఖర్చు అంచనా వేయబడినది.

| S. No. | ప్రతిపాదిత పని పేరు | అంచనా విలువ (రూ . లక్షలు ) |
|---|---|---|
| 1. | Formation of Roads With GSB & WMM to Opposite Penuel Gospel Church & Cross Roads Near Kandrika Jn in 64th Division. | 24.63 |

అధికారులు పరిశీలించి ప్రాధాన్యత ప్రాతిపదికపై వెనువెంటనే సదరు రోడ్లను పునరుద్ధించి ప్రజలకు తిరిగి రవాణా సౌకర్యమును కల్పించుటకు మౌఖిక ఆదేశములు జారీ చేసినారు.కావున సదరు పనిని అత్యవసరముగా చేపట్టవలసిన దృష్ట్యా గౌరవ మేయర్ గారి ముందస్తు అనుమతి తీసుకొని వి.యం.సి. సాధారణ నిధుల నుండి పరిపాలన మంజూరు చేసిన పనిని టెండర్లు పిలిచి పని జరుగుచున్నది. కావున సదరు పనిని చేపట్టుటకు టెండర్లు

పిలిచిన విధానమును ర్యాటిఫై చేయుటకు ప్రస్తుత స్టాండింగ్ కమిటీ కి ప్రతిపాదించుటకు కోరడమైనది.
(Rc.No.118296/2024)

36/250- విజయవాడ నగరపాలక సంస్థ, BRTS రోడ్డులో HCG క్యాన్సర్ హాస్పిటల్ వద్ద గల 6-lane వంతెనకు ఫెన్సింగ్ లేకపోవడం వలన కొందరు చెత్తను నేరుగా రైవస్ కాలువలో వేయడం వలన నీటి కాలుష్యం పెరిగిపోతోంది మరియు అలా చేయడం NGT గైడ్ లైన్స్ ప్రకారం విరుద్ధం కాబట్టి సదరు BRTS 6-lane వంతెనకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఉన్నది.

కావునసదరు పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనికి గాను 2024-25 SSR ను అనుసరించి రూ.26.05 లక్షలతో అంచనాలను తయారు చేయటమైనది.

| S. No. | Name of the work | Estimate Amount (Rs. In Lakhs) |
|---|---|---|
| 1. | Providing GI Chain link mesh fencing for existing BRTS 6 -lane Bridge at HCG Cancer Hospital in Works Division II. | 26.05 |

పైన తెలుపబడిన పనిని అత్యవసరముగా చేపట్టవలసిన దృష్ట్యా గౌరవ మేయర్ గారి ముందస్తు అనుమతి తీసుకొని వి.యం.సి. సాధారణ నిధుల నుండి పరిపాలన మంజూరు చేసిన పనికి టెండర్లు పిలిచి పనులు జరుగుచున్నవి కావున సదరు పనిని చేపట్టుటకు టెండర్లు పిలిచిన విధానమును ర్యాటిఫై చేయుటకు ప్రస్తుత స్టాండింగ్ కమిటీకి ప్రతిపాదించుటకు కోరడమైనది.
(Rc. E11-106270/2025)

37/251- విజయవాడ నగర పాలక సంస్థ, పరిధిలో ఇటీవలి సంవత్సరాల్లో భూగర్భ జల స్థాయి క్రమంగా తగ్గిపోవడం వలన త్రాగునీటి సరఫరా మరియు ఇతర అవసరాల కోసం నీటి కొరత సమస్యతీవ్రమవుతోంది. వర్షాకాలంలో పడే నీటిని సక్రమంగా సేకరించక పోవడంవలన, అదివృథా అవుతూ, భూగర్భజలాల నీటిమట్టము తరిగిపోతున్నాయి.

ఈ పరిస్థితుల్లో ఉన్నత అధికారుల ఆదేశముల మేరకు పట్టణంలో వర్షపు నీటి సంరక్షణ) Rain Water Harvesting) పద్ధతులను ప్రోత్సహించడం అత్యంత అవసరమైందిగా భావిస్తున్నాము .వర్షపు నీటి సేకరణ ద్వారా భూగర్భజలనిల్వలు పెరగడమే కాకుండా, పట్టణంలో నీటికొరతను నివారించవచ్చు.

ఈ నేపథ్యంలో, పట్టణంలోని సర్కిల్–2 పరిధిలోని అన్ని వార్డుల్లో మొత్తం 18వర్షపు నీటి సేకరణ నిర్మాణాలను) Rain Water Harvesting Structures) ఏర్పాటు చేయాలని నిర్ణయించడమైనది .ఈ నిర్మాణాల ద్వారా వర్షపు నీటిని భూగర్భజలాల్లోకి చొప్పించడానికి అనువైనవిధంగా సాంకేతిక పద్ధతులు అనుసరించబడతాయి.

విజయవాడ నగర పాలక సంస్థ,సర్కిల్-2 పరిధిలో వర్షపునీటి సంరక్షణ గుంతలు) Rain Water Harvesting Pits) తక్షణమే ఏర్పాటు చేయుటకు SSR 2024-25 రేట్ల ప్రకారము అంచనాలు తయారు చేయగా రూ.49.50 లక్షలు వచ్చియున్నది.

| Sl.No. | Name of the work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | Providing 18 No's of Rain Water Harvesting Pits at Various Locations in Works Division-II area. | Rs.49.50 |
| | మొత్తము | Rs.49.50 |

సదరు ఖర్చును అనగా రూ.**49.50** లక్షలు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల బడ్జెట్ నందు ఖర్చు చేయుటకు అనుమతి కోరుతూ స్థాయీసంఘము వారి ముందుంచటమైనది.
(Rc.E11-118168/2025)

38/252- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం 60 వ డివిజన్ మధురా నగర్ మరియు వాంబే కాలనీ మధ్య విజయవాడలోని BZA–VSKP విభాగంలో రైల్వే కి.మీ. 432/18–20 వద్ద రోడ్ అండర్ బ్రిడ్జ్ (RUB) నిర్మాణానికి సంబంధించి రైల్వే శాఖ ద్వారా ప్రతిపాదన ప్రక్రియలో ఉంది. సదరు పనిని చేపట్టుటకొరకు రైల్వే శాఖతో కలిసి నిర్వహించిన సంయుక్త పరిశీలనలో, వాంబే కాలనీ వైపున రైల్వే ట్రాక్‌కు సమాంతరంగా ఒక మున్సిపల్ కచ్చా కాలువ ప్రవహిస్తున్నది గమనించబడింది. ఈ కాలువ పరిసర ప్రాంతానికి కీలకమైన డ్రైనేజ్ అవుట్‌ఫ్లో మార్గంగా పనిచేస్తోంది. ప్రస్తుత కాలువకు తగిన విధంగా మళ్లింపు (డైవర్షన్) చేయకుండా RUB నిర్మాణాన్ని చేపడితే నీటి నిల్వ ఏర్పడి ప్రజలకు తీవ్రమైన అసౌకర్యం కలుగుతుందని రైల్వే అధికారులు సూచించారు. అందువల్ల, RUB నిర్మాణ పనులు ప్రారంభించే ముందు కచ్చా కాలువను మళ్లించడం అనివార్యం. కాలువ మళ్లింపు పూర్తైన వెంటనే RUB నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించవచ్చు అని రైల్వే అధికారులు లెటర్ ద్వారా ఇచ్చి ఉన్నారు.

కావున సదరు పనిని ప్రజా ప్రయోజనముల దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనికి గాను 2024-25 SSR ను అనుసరించి రూ.39.98 లక్షలకు ఖర్చు అంచనా తయారు చేయబడినది.

| S. No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1. | Providing 1200mm Dia RCC Pipe Line to along Compound Wall of STP for Diversion of Katcha Drain obstructing the alignment of Proposed RUB at Vambay Colony in 60th Division. | 39.98 |

పైన తెలుపబడిన పనిని వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకుపరిపాలన మంజూరు కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందుంచడమైనది.
(Rc.No.E11-120298/2025**)**

39/253- విజయవాడ నగరపాలక సంస్థ 59వ డివిజన్ సింగ్ నగర్ సీతారామపురం డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ నం సింగ్ నగర్ 40 MLD STP నకు రైల్వే ట్రాక్ క్రింద నుండి వచ్చు 500MM dIA CI పంపింగ్ మెయిన్ పోల్ నెంబరు 11/9-10 వద్ధ పాతది అగుట వలన ప;గిలి[పోయినది. అందువలన డ్రైనేజీ నీరు క్రింద నుండి రైల్వే ట్రాక్ పై క్రింద ఉన్న కంకర భాగము నుండి పారుదల ఉన్నందున, సదరు విషయమును రైల్వే అధికారులు నగరపాలక సంస్థ అధికారుల దృష్టికి లేఖ ద్వారా తెలపటమైనది.

సదరు వారి లేఖను అనుసరించి వాస్తవ ప్రదేశము యొక్క పరిశీలనను అనుసరించి ఆ ప్రదేశము వద్ద ఉన్న రైల్వే వారి యొక్క అండర్ టన్నెల్ గుండా పంపింగ్ మెయిన్ 600mm Dia DI K9 పైపులతో చేయుటకుగాను దిగువన తెలియపరిచిన పనికి గాను చేసిన విలువ రూ.49.75 లక్షలు SSR 2024-25 ప్రకారము వి.ఎం.సి. సాధారణ నిధుల నుండి పరిపాలన మంజూరు కొరకు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచటమైనది.

| S. No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1. | Realignment of existing damaged 500mm Dia CI Sewer pumping main with 600mm Dia DI K9 Pipe Line from Ramakrishna Puram to Singh Nagar thoroughexisting Railway Under Tunel in Works Division-II area. | 49.75 |

(Rc.E11-118082/2025)

40/254- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన వాణిజ్య సముదాయములలోని (షాపింగ్ కాంప్లెక్స్) షాపులకు ఈ-ఆక్షన్ పోర్టల్ ద్వారా టెండరు-కం-బహిరంగ వేలము నిర్వహించి, అందు హెచ్చు మొత్తము ఆఫర్ చేసిన టెండరుదారులకు స్థాయీ సంఘము వారి ఆమోదముతో, ఆఫర్ చేసిన లీజు మొత్తములు (EMD పోను బ్యాలెన్స్ లీజు మొత్తము, ఆఫర్ చేసిన లీజు మొత్తముపై 18% GST, సెక్యూరిటీ డిపాజిట్ మరియు ఎలక్ట్రిసిటీ డిపాజిట్ ఛార్జీలు మొదలైనవి) చెల్లించిన తదుపరి లీజుకు కేటాయించుట జరుగుచున్నది.

షాపుల అద్దెలు క్రమపద్ధతిలో వసూలు చేయుటకు అనగా లీజుదారులు సకాలములో అద్దెలు చెల్లించుటకుగాను, ఇప్పటినుండి షాపులను లీజులకు కేటాయించునపుడు పై తెలిపిన లీజు మొత్తములు (EMD పోను, బ్యాలెన్స్ లీజు మొత్తము, ఆఫర్ చేసిన లీజు మొత్తముపై 18% GST, సెక్యూరిటీ డిపాజిట్ మరియు ఎలక్ట్రిసిటీ డిపాజిట్ ఛార్జీలు మొదలైనవి) తోపాటు మూడు సంవత్సరముల చెల్లుబాటు కలిగిన 6 నెలల అద్దె విలువకు బ్యాంకు గ్యారంటీని టెండరుదారులు సమర్పించవలసినదిగాను, సదరు బ్యాంకు గ్యారంటీని లీజుదారులు ప్రతి మూడు సంవత్సరములకు ఒకసారి రెన్యూవల్ చేసి ఆఫీసునకు ఇచ్చిన తదుపరి మాత్రమే, సదరు షాపు లీజు కాలపరిమితి పెంపుదల చేయబడునని లీజు షరతులలో చేర్చుకొనవలసియున్నది.

మరియు ప్రస్తుతం, టెండరు షెడ్యూల్ ధర జనరల్ / షెడ్యూల్ కులములు / షెడ్యూల్ తెగలు / శారీరక వైకల్యం ఉన్న (PHC) కేటగిరిల వారికి రూ.3,000/- + GST @ 18% రూ.540/-లతో కలిపి వసూలు చేయుట జరుగుచున్నది. సదరు మొత్తము ఎక్కువగా వున్నందున, టెండర్ల నందు ఎక్కువ మంది పాల్గొనుటకు వీలు లేకుండా ఉన్నది.

కావున, ఇప్పటినుండి షాపులు లీజుకు కేటాయించునపుడు, టెండరు షెడ్యూల్ ధర జనరల్ కేటగిరీ వారికి రూ.2,000/-లు + GST @ 18% రూ.360/-లుగా మరియు షెడ్యూల్ కులములు / షెడ్యూల్ తెగలు / శారీరక వైకల్యం ఉన్న (PHC) కేటగిరిల వారికి రూ.500/- + GST @ 18% రూ.90/-లుగా నిర్ణయించి వసూలు చేయుటకుగాను మరియు మూడు సంవత్సరముల చెల్లుబాటు కలిగిన 6 నెలల అద్దె విలువ గల బ్యాంకు గ్యారంటీని టెండరుదారులు సమర్పించవలసినదిగాను, సదరు బ్యాంకు గ్యారంటీని లీజుదారులు ప్రతి మూడు సంవత్సరములకు ఒకసారి రెన్యూవల్ చేసి ఆఫీసునకు ఇచ్చిన తదుపరి మాత్రమే, సదరు షాపు లీజు కాలపరిమితి పెంపుదల చేయబడునని లీజు షరతులలో పేర్కొను విషయమై నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N3-120520/2025 – E.No.108437)

41/255- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-2 ఏరియాలోని ఈ క్రింది తెలిపిన కాంప్లెక్స్ ల నందలి షాపుల 3 సంవత్సరముల లీజుకాలము పూర్తి అయినందున మరియు సదరు షాపుల యొక్క లీజుకాలము 25 సంవత్సరములు లోపు వున్నందున, సదరు కాంప్లెక్స్ ల నందలి ఈ క్రింది తెలిపిన షాపుల లీజులు రెన్యూవల్ చేయవలసియున్నది.

ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.120, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ (J1) డిపార్టుమెంటు, ది.31-03-2011 ప్రకారము, మూడు సంవత్సరముల లీజు కాలపరిమితి నిండిన షాపులకు లీజుదారులు సమీపంలో ఉన్న షాపుల మునుపటి అద్దె లేదా ప్రస్తుత మార్కెట్ విలువ కంటే 33 1/3% ఎక్కువ మొత్తంలో లీజును పునరుద్ధరించడానికి అంగీకరిస్తే, ఏది ఎక్కువ అయితే దానిని అద్దెగా నిర్ణయించవలసినదిగా తెలియజేసియున్నారు.

షాపింగ్ కాంప్లెక్స్ పేరు మరియు రెన్యూవల్ చేయవలసిన షాపుల నంబర్లు ఈ దిగువ పట్టికలో తెలియజేయడమైనది.

| వ. సంఖ్య | కాంప్లెక్స్ నంబరు | కాంప్లెక్స్ పేరు | లీజు రెన్యూవల్ చేయవలసిన షాపు నంబర్లు | లీజు రెన్యూవల్ చేయవలసిన మొత్తము షాపుల సంఖ్య |
|---|---|---|---|---|
| **1** | **2** | **3** | **4** | **5** |
| 1 | 32 | డా.యన్.టి.ఆర్. కమర్షియల్ కాంప్లెక్స్ | 8, 13, 23, 24, 36, 40, 46, 49, 50, 51, 53, 63, 64, 65, 74, 75, 91 & LGF4 | 18 (2 Spells) |

కావున, ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.120, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ (J1) డిపార్టుమెంటు, ది.31-03-2011 ప్రకారము, పై పట్టికలో పేర్కొనబడిన షాపుల యొక్క లీజు ప్రారంభ తేది, ప్రస్తుతపు అద్దె, సదరు అద్దెపై 33 1/3% పెంపుదల చేయగా వచ్చు మొత్తము మరియు ఆయా కాంప్లెక్స్ ల సమీపములో ప్రస్తుతము కొనసాగుచున్న అద్దె రెండిటిలో ఏది ఎక్కువ అయితే ఆ మొత్తము పెంచుటకు ప్రతిపాదించిన వివరములతో కూడిన జాబితాను యిందుతో జతపరచుచూ, ఆయా షాపులకు ఎదురుగా ప్రతిపాదించిన కాలములకు లీజు పొడిగించు విషయమై నిర్ణయము కొరకు స్థాయి సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N3-114775/2025 – E.No.100119)

42/256- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన కెనాల్ రోడ్ పార్కింగ్ ప్రదేశము–వినాయకుని గుడి వెనుక నుండి బొడ్డుబొమ్మ వరకు గల పార్కింగ్ ప్రదేశమునకు పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును ఒక సంవత్సర కాలము పాటు లీజుకు ఇచ్చుటకుగాను ఈ-ఆక్షన్ పోర్టల్ (e-Auction Portal) ద్వారా ది.02-10-2025న ఈ-ఆక్షన్ నోటీసును దినపత్రిక నందు ప్రచురించగా, సదరు టెండరు నోటీసు ప్రకారము ది.23-10-2025న ఈ- ఆక్షన్ పోర్టల్ (e-Auction Portal)ను తెరవగా, ముగ్గురు బిడ్డర్లు దాఖలు చేసియున్నారు మరియు వారి వివరములు, సమర్పించిన డాక్యుమెంట్ల (ఆఫీసు వారిచే సూచించబడిన)ను ఈ క్రింది పట్టికలో తెలియజేయడమైనది.

| వ.నెం. | ఈ-ఆక్షన్ పోర్టల్ (e-Auction Portal) నందు దాఖలు చేసిన బిడ్డర్లు | ట్రేడ్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్, ఆధార్ కార్డు, పాన్ కార్డు, GST డాక్యుమెంట్, బ్యాంకు ఎకౌంటు మొదటి పేజి మరియు చిరునామా, ఫోన్ నంబరు సమర్పించినారా / లేదా |
|---|---|---|
| 1 | M/s.Gammadion Studios, Vijayawada | పై సూచించినవి సమర్పించియున్నారు. |
| 2 | M/s.Subharoj Enterprises, Vijayawada | పాన్ కార్డు, బ్యాంకు ఎకౌంటు మొదటి పేజి మరియు చిరునామా, ఫోన్ నంబరు సమర్పించియుండలేదు. |
| 3 | M/s.GMR Enterprises, Vijayawada | పై సూచించినవి సమర్పించియున్నారు. |

పై పట్టిక ప్రకారము, M/s.Subharoj Enterprises, Vijayawada వారు ఆఫీసు వారు సూచించిన డాక్యుమెంట్లు అన్నియూ సమర్పించనందున, వారిని dis-qualify చేసి, ఈ-ఆక్షన్ నందు పాల్గొనుటకు అనర్హులుగా చేయడమైనది. M/s.Gammadion Studios, Vijayawada మరియు M/s.GMR Enterprises, Vijayawada వారలను ఈ-ఆక్షన్ నందు పాల్గొనుటకు అర్హులుగా ప్రకటించడమైనది. తదుపరి, సదరు ఈ-ఆక్షన్ పోర్టల్ (e-Auction Portal) నందు ఈ-ఆక్షన్ లో కోట్ చేసిన వివరములను ఈ క్రింది పట్టికలో తెలియజేయడమైనది.

**కెనాల్ రోడ్ పార్కింగ్ ప్రదేశము–వినాయకుని గుడి వెనుక నుండి బొడ్డుబొమ్మ వరకు గల పార్కింగ్ ప్రదేశము**
**(e-Auction ID No.25317):**

| వ. నెం. | టెండరుదారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన కనీస గుడ్ విల్ రూ. | ఈ-ఆక్షన్ పోర్టల్ (e-Auction Portal) నందు కోట్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD మొత్తము రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|
| **1** | **2** | **3** | **4** | **6** | **7** |
| 1 | M/s.GMR Enterprises, Vijayawada | 41,56,130/- | 5,71,26,130/- | Rs. 10,39,100/- through online | H1 బిడ్డర్ |
| 2 | M/s.Gammadion Studios, Vijayawada | 41,56,130/- | 5,71,20,130/- | Rs. 10,39,100/- through online | H2 బిడ్డర్ |

పై పట్టిక ప్రకారము, M/s. GMR Enterprises, Vijayawada వారు ఈ-ఆక్షన్ పోర్టల్ (e-Auction Portal) నందు రూ.5,71,26,130/-లు హెచ్చు మొత్తము కోట్ (Quote) చేసియున్నారు. సదరు మొత్తము ఆఫీసు వారిచే నిర్ణయించబడిన అప్ సెట్ మొత్తమునకు రూ.5,29,70,000/-లు అదనముగా ఉన్నది.

కేంద్ర ప్రభుత్వము వారు నోటిఫికేషన్ నెం.12/2017 Central Tax (Rate) Under GST, Point No.4, Chapter No.99) అనుసరించి పార్కింగ్ ఫీజు వసూలుపై GST మినహాయింపు ఇవ్వవచ్చునని అకౌంట్స్ కన్సల్టెంట్ వారు సూచనలు యిచ్చియున్నారు. కావున, అకౌంట్స్ కన్సల్టెంట్ వారు ఇచ్చిన సూచనల ప్రకారం, పార్కింగ్ ఫీజు వసూలుపై GST మినహాయింపును స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.SC/2022-2023/187, ది.06-02-2023 నందు ఆమోదించడమైనది.

కావున, కెనాల్ రోడ్ పార్కింగ్ ప్రదేశము–వినాయకుని గుడి వెనుక నుండి బొడ్డుబొమ్మ వరకు గల పార్కింగ్ ప్రదేశమునకు M/s.GMR Enterprises, Vijayawada గారు ఈ-ఆక్షన్ పోర్టల్ (e-Auction Portal) నందు హెచ్చు మొత్తము రూ.5,71,26,130/-లు ఆఫర్ చేసినందున, పై తెలిపిన కేంద్ర ప్రభుత్వ నోటిఫికేషన్ ప్రకారము, GSTని మినహాయించుచూ మరియు సదరు లీజు మొత్తమును 12 సమ నెలవారీ వాయిదాలుగా చెల్లించు పద్ధతిపై, ఐదు నెలవారీ వాయిదాల మొత్తము రూ2,38,02,555/- (రూ. 47,60,511/- X 5 నెలలు)లను సెక్యూరిటీ డిపాజిట్ గా చెల్లించిన తదుపరి కెనాల్ రోడ్ పార్కింగ్ ప్రదేశము–వినాయకుని గుడి వెనుక నుండి బొడ్డుబొమ్మ వరకు గల పార్కింగ్ ప్రదేశము నందు పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును M/s.GMR Enterprises, Vijayawada గారికి ఒక సంవత్సర కాలము పాటు లీజు కేటాయించు విషయముపై నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది .
(Rc.N2-106343/2023)

43/257- విజయవాడ నగర పాలక సంస్థకు చెందిన కె.బి.యన్. సెల్లార్ పార్కింగు ప్రదేశము, చిట్టూరి కాంప్లెక్స్ రోడ్ సైడ్ పార్కింగ్ ప్రదేశము నందు పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును శ్రీ పణుకు ఫణీంద్ర డూండీ, S/o పి.చెన్న కేశవరావు వారికి ఒక సంవత్సర కాలము పాటు అనగా ది.03-01-2025 నుండి 02-01-2026 వరకు రూ.11,34,007/-లు చెల్లించు పద్ధతిపై లీజుకిచ్చుటకుగాను ఆమోదించిన స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.SC/2024-2025/116, ది.28-12-2024ను చదవడమైనది.

కె.బి.యన్. సెల్లార్ పార్కింగు ప్రదేశము, చిట్టూరి కాంప్లెక్స్ రోడ్ సైడ్ పార్కింగ్ ప్రదేశము యొక్క లీజుదారుడు శ్రీ పణుకు ఫణీంద్ర డూండీ, S/o పి.చెన్న కేశవరావు గారు లీజు మొత్తము రూ11,34,007/-లను క్రమ వాయిదాలలో ఇప్పటివరకు ఎటువంటి బకాయిలు లేకుండా చెల్లించియున్నారు.

కేంద్ర ప్రభుత్వము వారు నోటిఫికేషన్ నెం.12/2017 Central Tax (Rate) Under GST, Point No.4, Chapter No.99) అనుసరించి పార్కింగ్ ఫీజు వసూలుపై GST మినహాయింపు ఇవ్వవచ్చునని అకౌంట్స్ కన్సల్టెంట్ వారు సూచనలు యిచ్చియున్నారు. కావున, అకౌంట్స్ కన్సల్టెంట్ వారు ఇచ్చిన సూచనల ప్రకారం, పార్కింగ్ ఫీజు వసూలుపై GST మినహాయింపును స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.SC/2022-2023/187, ది.06-02-2023 నందు ఆమోదించడమైనది.

కావున, కె.బి.యన్. సెల్లార్ పార్కింగు ప్రదేశము, చిట్టూరి కాంప్లెక్స్ రోడ్ సైడ్ పార్కింగ్ ప్రదేశము యొక్క లీజు కాలపరిమితి ది.02-01-2026తో ముగియుచున్నందున, GSTని మినహాయించుచూ, ప్రస్తుతము చెల్లించుచున్న లీజు మొత్తముపై 11.11% పెంచి రూ.12,59,995/-లు (రూ.11,34,007/- + రూ.1,25,988/-) + IT @ 2%తో కలిపి చెల్లించు పద్ధతి పై మరియు సదరు లీజు మొత్తమును 12 సమ నెలవారీ వాయిదాలుగా చెల్లించు పద్ధతిపై, మూడు నెలవారీ వాయిదాల మొత్తము రూ.3,15,000/- (రూ.1,05,000/- X 3 నెలలు)లను సెక్యూరిటీ డిపాజిట్ గా చెల్లించిన తదుపరి శ్రీ పణుకు ఫణీంద్ర డూండీ, S/o. పి.చెన్న కేశవరావు వారికి మరియొక సంవత్సర కాలమునకు అనగా ది.03-01-2026 నుండి 02-01-2027 వరకు లీజు పొడిగించు విషయములో తగు నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N2-104638/2023 – E.No.30648)

44/258- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన విజయవాడ నగరపాలక సంస్థ **మెయిన్ ఆఫీసు రోడ్ సైడ్ మార్జిన్స్ పార్కింగ్ ప్రదేశము** నందు పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును సీల్డ్ టెండరు నందు రూ.15,50,555/-లు హెచ్చు మొత్తము కోట్ (Quote) చేసిన శ్రీ మల్లా సత్యనారాయణ, S/o.యం.పిచ్చయ్య గారికి ఒక సంవత్సర కాలము పాటు లీజు కేటాయించుటకు స్థాయీ సంఘము వారు ఆమోదించిన తీర్మానము నెం. SC/2025-2026/6, ది.11-04-2025ను చదవడమైనది.

సదరు స్థాయీ సంఘము వారి తీర్మానము ననుసరించి, సదరు పార్కింగ్ ప్రదేశము కేటాయించుటకు శ్రీ మల్లా సత్యనారాయణ వారికి ది.19-04-2025న కాషన్ డిపాజిట్ మొత్తాన్ని రూ.3,31,139/- చెల్లించవలసినదిగా నోటీసు జారీ చేయడమైనది. ది.24-04-2025న శ్రీ మల్లా సత్యనారాయణ గారు తన అర్జీ నందు వేసవి కాలం కారణంగా ఎటువంటి వ్యాపారం జరగడం లేదని, అందువల్ల ఆర్థిక నష్టం వాటిల్లునని సదరు పార్కింగ్ ప్రదేశమును తీసుకోవడానికి నిరాకరించియున్నారు. ఆ తదుపరి, 2వ అత్యధిక బిడ్డర్ అయిన శ్రీ ఎన్.సంజీవరావు వారిని సంప్రదించగా, వారు కూడా సదరు పార్కింగ్ ప్రదేశమును తీసుకోవడానికి నిరాకరించియున్నారు. కావున, లీజు నిబంధనల ప్రకారం, శ్రీ మల్లా సత్యనారాయణ వారు చెల్లించిన EMD తిరిగి చెల్లించుటకు అవకాశం లేనందున, సదరు చెల్లించిన EMD మొత్తము రూ.56,500/-లను విజయవాడ నగరపాలక సంస్థ నిధులకు జమ చేయుచూ, సదరు టెండరును రద్దుపరచి, మరలా లీజు కిచ్చుటకుగాను, ది.18-08-2025న గల టెండరు నోటీసు ప్రకారము, సంవత్సరమునకు రూ.2,25,709/-లు అప్ సెట్ వాల్యూగా నిర్ణయించి ఈ-ఆక్షన్ పోర్టల్ (e-Auction Portal) నందు టెండర్లు ఆహ్వానించడమైనది.

సదరు టెండరు నోటిఫికేషన్ ప్రకారము, మునిసిపల్ కార్పొరేషన్ మెయిన్ ఆఫీసు, రోడ్ సైడ్ మార్జిన్స్ పార్కింగ్ ప్రదేశము నందలి పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును ఒక సంవత్సర కాలము పాటు ఈ-ఆక్షన్ పోర్టల్ (e-Auction Portal) ద్వారా ది.18-08-2025న టెండరు నోటీసును దినపత్రిక నందు ప్రచురించగా, సదరు టెండరు కొరకు ఈ-ఆక్షన్ పోర్టల్ (e-Auction Portal) నందు ఇద్దరు టెండరుదారులు టెండర్లు దాఖలు చేయగా, సదరు టెండరుదారులు విజయవాడ నగరపాలక సంస్థ, ఎస్టేట్ విభాగము వారు టెండరు షెడ్యూల్ నందు పేర్కొనబడిన డాక్యుమెంట్లు (Udhyam వారిచే జారీ చేయబడిన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, పాన్ కార్డు / IT returns, GST రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, సేవింగ్స్ ఖాతా మొదటి పేజి / బ్యాంకు అధికారులచే ధృవీకరించబడిన కరెంటు ఖాతా యొక్క 6 నెలల బ్యాంకు స్టేట్మెంట్, ఆధార్ కార్డు మరియు చిరునామా, ఫోన్ నంబరు)ను ఈ-ఆక్షన్ పోర్టల్ (e-Auction Portal) నందు దాఖలు చేయనందున, ఈ-ఆక్షన్ పోర్టల్ (e-Auction Portal) తిరస్కరించడమైనది.

తదుపరి, ది.24-09-2025న పార్టు టెండరు నోటీసును దినపత్రిక నందు ప్రచురించటమైనది. సదరు టెండరు నోటీసు ప్రకారము ది.03-10-2025న ఈ-ఆక్షన్ పోర్టల్ (e-Auction Portal)ను తెరవగా, సింగిల్ బిడ్డర్ టెండరు దాఖలు చేయగా, టెండరు నిబంధనల ప్రకారము ఆఫీసు వారు సూచించిన విధముగా, ట్రేడ్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్, ఆధార్ కార్డు, పాన్ కార్డు, GST డాక్యుమెంట్ మరియు బ్యాంకు ఎకౌంటు మొదటి పేజి మొదలైన పత్రములు సమర్పించియున్నందున, సింగిల్ బిడ్డర్ ఓపెన్ ఆక్షన్ నందు పాల్గొనుటకు అర్హత పొందియున్నారు. తదుపరి, సదరు బిడ్డర్ ఈ-ఆక్షన్ పోర్టల్ (e-Auction Portal) నందు ఓపెన్ ఆక్షన్ లో కోట్ చేసిన వివరములు ఈ క్రింది పట్టికలో తెలియజేయడమైనది.

**<u>మునిసిపల్ కార్పొరేషన్ మెయిన్ ఆఫీసు, రోడ్ సైడ్ మార్జిన్స్ పార్కింగ్ ప్రదేశము (Tender ID No.25306):</u>**

| వ. నెం. | టెండరుదారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన కనీస గుడ్ విల్ రూ. | ఈ-ఆక్షన్ పోర్టల్ (e-Auction Portal) నందు కోట్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD మొత్తము రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|
| **1** | **2** | **3** | **4** | **6** | **7** |
| 1 | M/s.GMR Enterprises, Vijayawada | 2,25,709/- | 2,33,709/- | Rs.56,500/- through online vide payment ID No.67359, Dt.01-10-2025 | సింగిల్ బిడ్డర్ |

పై పట్టిక ప్రకారము, M/s.GMR Enterprises, Vijayawada వారు ఈ-ఆక్షన్ పోర్టల్ (e-Auction Portal) నందు రూ.2,33,709/-లు హెచ్చు మొత్తము కోట్ (Quote) చేసియున్నారు. సదరు మొత్తము ఆఫీసు వారిచే నిర్ణయించబడిన అప్ సెట్ మొత్తమునకు రూ.8,000/-లు అదనముగా ఉన్నది.

కేంద్ర ప్రభుత్వము వారు నోటిఫికేషన్ నెం.12/2017 Central Tax (Rate) Under GST, Point No.4, Chapter No.99) అనుసరించి పార్కింగ్ ఫీజు వసూలుపై GST మినహాయింపు ఇవ్వవచ్చునని అకౌంట్స్ కన్సల్టెంట్ వారు సూచనలు యిచ్చియున్నారు. కావున, అకౌంట్స్ కన్సల్టెంట్ వారు ఇచ్చిన సూచనల ప్రకారం, పార్కింగ్ ఫీజు వసూలుపై GST మినహాయింపును స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.SC/2022-2023/187, ది.06-02-2023 నందు ఆమోదించడమైనది.

కావున, **మునిసిపల్ కార్పొరేషన్ మెయిన్ ఆఫీసు, రోడ్ సైడ్ మార్జిన్స్ పార్కింగ్ ప్రదేశమున**కు M/s.GMR Enterprises, Vijayawada గారు ఈ-ఆక్షన్ పోర్టల్ (e-Auction Portal) నందు హెచ్చు మొత్తము రూ.2,33,709/-లు ఆఫర్ చేసినందున, పై తెలిపిన కేంద్ర ప్రభుత్వ నోటిఫికేషన్ ప్రకారము, GSTని మినహాయించుచూ మరియు సదరు లీజు మొత్తమును 12 సమ నెలవారీ వాయిదాలుగా చెల్లించు పద్ధతిపై, ఐదు నెలవారీ వాయిదాల మొత్తము రూ.97,380/- (రూ.19,476/- X 5 నెలలు)లను సెక్యూరిటీ డిపాజిట్ గా చెల్లించిన మునిసిపల్ కార్పొరేషన్ మెయిన్ ఆఫీసు, రోడ్ సైడ్ మార్జిన్స్ పార్కింగ్ ప్రదేశము నందు పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును M/s.GMR Enterprises, Vijayawada గారికి ఒక సంవత్సర కాలము పాటు లీజు కేటాయించు విషయముపై నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N2-109856/2022 – E.No.89727)

45/259- ది వైస్-ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్, తెలంగాణ రాష్ట్ర హ్యాండ్లూమ్ వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ (TGSCO ఫాబ్రిక్స్) వారు TGSCO అనేది చేనేత రంగాన్ని ప్రోత్సహించడానికి మరియు నిలబెట్టడానికి అంకితమైన ప్రభుత్వ సంస్థ అని, ఇది అన్ని ప్రాథమిక చేనేత వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీలు మరియు నేత కార్మికులు నేత కార్మికులకు ఆర్థిక సాధికారతను అందించడం మరియు గొప్ప విభిన్న చేనేత సంప్రదాయాలను పరిరక్షించడం మరియు ప్రోత్సహించడం అనే లక్ష్యంతో వారి సమాన ఉత్పత్తులను మార్కెట్ చేయడానికి ఒక కీలకమైన వేదికను అందిస్తుందని పేర్కొన్నారు. తదుపరి, TGSCO వారు గవర్నర్‌పేట్‌లోని రాజగోపాలాచారి వీధిలోని అరండల్ మున్సిపల్ కాంప్లెక్స్ నందలి గ్రౌండ్ ఫ్లోర్‌లో షాప్ నెం.7 ఖాళీగా వున్నందున సదరు షాపును గవర్నమెంట్ రేట్ల ప్రకారం అద్దె చెల్లించు పద్ధతిపై కేటాయింపు చేయవలసినదిగా కోరినారు.

అందుపై, విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన అరండల్ మునిసిపల్ కాంప్లెక్స్ నందలి గ్రౌండ్ ఫ్లోర్ నందలి 264 చ.అడుగుల విస్తీర్ణముతో షాప్ నెం.7 ఖాళీగా ఉన్నది.

ప్రభుత్వము వారు G.O.Ms.No.37, Finance (FMU-TR&B) Department, dt.07-03-2016 నందు వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయములు ప్రైవేటు బిల్డింగ్ లలో ఏర్పాటు చేసుకొను సందర్భములో చెల్లించవలసిన అద్దెను విజయవాడ ప్రాంతములో చ.అ నకు రూ-/15.లు చెల్లించవలసినదిగాను మరియు ప్రతి రెండు సంవత్సరముల లీజు కాలము తదుపరి, కొనసాగుచున్న అద్దెపై 5% పెంపుదలతో చెల్లించవలసినదిగా ఉత్తర్వులు జారీచేసినారు.

సదరు కాంప్లెక్స్, షాపు నంబర్లు, విస్తీర్ణము, నెలసరి అద్దె వివరములు ఈ దిగువ చూపడమైనది.

| వ. నెం. | కాంప్లెక్స్ యొక్క పేరు | షాపు నెం. | విస్తీర్ణము చ.అ,లలో | చ.అడుగుకు రేటు రూ.లలో | నెలసరి అద్దె రూ.లలో |
|---|---|---|---|---|---|
| 1. | అరండల్ మునిసిపల్ కాంప్లెక్స్ | 7 | 264 | 15/- | 3,960/- |

కావున, ది వైస్-ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్, తెలంగాణ రాష్ట్ర హ్యాండ్లూమ్ వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ (TGSCO ఫాబ్రిక్స్) వారు కోరిన విధముగా, విజయవాడ నగరపాలక సంస్థకు అరండల్ మునిసిపల్ కాంప్లెక్స్ నందలి గ్రౌండ్ ఫ్లోర్ నందలి 264 చ.అడుగుల విస్తీర్ణముతో షాప్ నెం.7ను ది వైస్-ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్, తెలంగాణ రాష్ట్ర హ్యాండ్లూమ్ వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ (TGSCO ఫాబ్రిక్స్) వారికి షోరూమ్ ఏర్పాటుకు కేటాయించుచూ, పై పేర్కొనిన ప్రభుత్వ ఉత్తర్వుల ననుసరించి చ.అ నకు రూ.15/-లు చొప్పున లెక్కించగా, సదరు షాపును నెలసరి అద్దె రూ.3,960/- (264 Sft. X Rs.15/- per Sft.)లుగా నిర్ణయిస్తూ, ప్రతి రెండు సంవత్సరముల లీజు కాలము తదుపరి, కొనసాగుచున్న అద్దెపై 5% పెంపుదలతో రెండు సంవత్సరముల కాలమునకు లీజుకు కేటాయించు విషయమై స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.N3-100627/2025 – E.No.78747)

46/260- విజయవాడ నగర పాలక సంస్థకు చెందిన యన్.టి.ఆర్.సెల్లార్ మరియు యన్.టి.ఆర్. - ఎ.యం.సి మధ్య గల పార్కింగ్ ప్రదేశము నందు పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును శ్రీ సి.హెచ్. నవీన్ చౌదరి వారికి ఒక సంవత్సర కాలము పాటు అనగా ది.09-12-2024 నుండి 08-12-2025 వరకు రూ.92,05,000-/లు చెల్లించు పద్ధతిపై లీజుకిచ్చుటకుగాను ఆమోదించిన స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.SC/2024-2025/116, ది.28-12-2024ను చదవడమైనది.

యన్.టి.ఆర్.సెల్లార్ మరియు యన్.టి.ఆర్. - ఎ.యం.సి మధ్య గల పార్కింగ్ ప్రదేశము యొక్క లీజుదారుడు శ్రీ సి.హెచ్.నవీన్ చౌదరి గారు లీజు మొత్తము రూ.92,05,000/-లను క్రమ వాయిదాలలో ఎటువంటి బకాయిలు లేకుండా చెల్లించియున్నారు.

కేంద్ర ప్రభుత్వము వారు నోటిఫికేషన్ నెం.12/2017 Central Tax (Rate) Under GST, Point No.4, Chapter No.99) అనుసరించి పార్కింగ్ ఫీజు వసూలుపై GST మినహాయింపు ఇవ్వవచ్చునని అకౌంట్స్ కన్సల్టెంట్ వారు సూచనలు యిచ్చియున్నారు. కావున, అకౌంట్స్ కన్సల్టెంట్ వారు ఇచ్చిన సూచనల ప్రకారం, పార్కింగ్ ఫీజు వసూలుపై GST మినహాయింపును స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.SC/2022-2023/187, ది.06-02-2023 నందు ఆమోదించడమైనది.

కావున, యన్.టి.ఆర్.సెల్లార్ మరియు యన్.టి.ఆర్. - ఎ.యం.సి మధ్య గల పార్కింగ్ ప్రదేశము యొక్క లీజు కాలపరిమితి ది.08-12-2025తో ముగియుచున్నందున, GSTని మినహాయించుచూ ,ప్రస్తుతము చెల్లించుచున్న లీజు మొత్తముపై 11.11% రూ.1,02,27,675/-లు (రూ.92,05,000/- + రూ.10,22,675/-) + IT @ 2%తో కలిపి చెల్లించు పద్ధతి పై మరియు సదరు లీజు మొత్తమును 12 సమ నెలవారీ వాయిదాలుగా చెల్లించు పద్ధతిపై ,మూడు నెలవారీ వాయిదాల మొత్తము రూ.25,56,921 -/(రూ.8,52,307/- X 3 నెలలు)లను సెక్యూరిటీ డిపాజిట్ గా చెల్లించిన తదుపరి శ్రీ సి.హెచ్.నవీన్ చౌదరి, S/o సిహెచ్.వెంకన్నబాబు వారికి మరియొక సంవత్సర కాలమునకు అనగాది.03-01-2026 నుండి 02-01-2027 వరకు లీజు పొడిగించు విషయములో తగు నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N2-109915/2021 – E.No.17461)

47/261- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన కె.జె. గుప్తా కళ్యాణమండపమును ఐ.ఏ.యస్. ఆఫీసర్స్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ వారికి నెలకు అద్దె రూ.42,000/-లు మరియు GST @ 18% రూ.7,560/-లు వెరశి రూ.49,560/-లు చెల్లించు పద్ధతిపై ఒక సంవత్సర కాలమునకు అనగా ది.01-01-2021 నుండి 31-12-2021 వరకు లీజుకు ఇచ్చుటకు స్థాయీ సంఘము తీర్మానము నెం.131, ది.19-12-2020 మరియు ది.31-12-2021తో లీజు కాలము ముగిసినందున, తదుపరి సంవత్సరము అనగా ది.01-01-2022 నుండి 31-12-2022 వరకు నెలకు అద్దె రూ.42,000/-లు మరియు GST @ 18% రూ.7,560/-లు వెరశి రూ.49,560/-లు చెల్లించు పద్ధతిపై లీజు పొడిగించుటకు స్థాయీ సంఘము తీర్మానము నెం.SC/2021-2022/11/123, ది.06-12-2021లను చదవడమైనది.

ది జనరల్ సెక్రటరీ, ఐ.ఏ.యస్. ఆఫీసర్స్ అసోసియేషన్ వారి లీజుకాలము ది.31-12-2022తో ముగిసియున్నది. కానీ, సదరు అసోసియేషన్ వారు ది.01-01-2023 నుండి 31-10-2025 వరకు నెలవారీ అద్దె రూ.42,000/-లు మరియు GST @ 18% రూ.7,560/-లు వెరశి రూ.49,560/-లు చెల్లించియున్నందున, సదరు అసోసియేషన్ వారి లీజును కొనసాగించడమైనది.

ఇందుపై, కె.జె.గుప్తా కళ్యాణమండపమును ఐ.ఏ.యస్. ఆఫీసర్స్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ వారికి నెలకు అద్దె రూ.42,000/-లు మరియు GST @ 18% రూ.7,560/-లు వెరశి రూ.49,560/-లు చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలమునకు అనగా ది.01-01-2023 నుండి 31-12-2025 వరకు లీజు పొడిగింపుపై ఆఫీసు వారు తీసుకొనిన చర్యను ర్యాటిఫై చేయు విషయముపై నిర్ణయము కొరకు మరియు తదుపరి మూడు సంవత్సరముల కాలమునకు అనగా ది.01-01-2026 నుండి 31-12-2028 వరకు నెలకు అద్దె రూ.42,000/-లు మరియు GST @ 18% రూ.7,560/-లు వెరశి రూ.49,560/-లు చెల్లించు పద్ధతిపై లీజు పొడిగించు విషయముపై నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N4-104182/2020 – E.No.108433)

48/262- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలోని హెచ్.బి కాలనీ డ్రైనేజీ పంపింగ్ స్టేషను ఇటీవల వచ్చిన కృష్ణానది మరియు బుడమేరు వరదల కారణముగా పూర్తిగా దెబ్బతినడం వలన డ్రైనేజీ పంపింగ్ స్టేషను పునర్నిర్మాణం చేయుట కొరకు స్థాయీ సంఘం వారి ముందు ఉంచుటకు తయారు చేసిన ప్రియాంబులు.

ప్రస్తుతం ఉన్న హెచ్‌బి కాలనీ డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ నందు ఒక బావి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నీటిని సేకరించుట కొరకు మరియు రెండో బావి నందు డివిడి పంప్ సెట్‌ల ద్వారా డ్రైనేజీ నీటిని పంపింగ్ చేయుట కొరకు ఏర్పాటు చేయటమైనది. కానీ ఇటీవల వచ్చిన కృష్ణానది మరియు బుడమేరు వరదల కారణముగా డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ పూర్తిగా దెబ్బతిని కూలి పోవుటకు సిద్ధంగా నున్నది. కావున సంపుపై నిర్మాణం తొలగించి నూతన డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ నిర్మించవలసిన ఆవశ్యకత వున్నది.

ఈ ప్రక్రియలో భాగంగా, సంపుకు సమీపముగా నూతన నిర్మాణంను R.C.C స్ట్రక్చర్ తో చేపట్టుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయటమైనది. ఈ ప్రతిపాదనల ప్రకారం, నూతన డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ నిర్మాణమునకు సంబంధించి SoR 2025-2026 ప్రకారం రూ.36,30,000/-లకు అంచనాలు తయారు చేయడమైనది.

కావున, హెచ్.బి కాలనీ డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ పునర్నిర్మాణం చేయుటకు తయారు చేసిన అంచనా మొత్తము రూ.36,30,000/-లకు పరిపాలన మంజూరు కొరకు మరియు ఈ పని ఖర్చును 2025-2026 రివైజ్డ్ బడ్జెట్ సాధారణ నిధులు నుండి మంజూరు చేయుటకు మరియు e-procurement ప్లాట్ ఫాం నుండి టెండర్ పిలుచుటకు అనుమతి కోరుచూ స్టాండింగ్ కమిటి వారి ఆమోదమునకు ఉంచడమైనది.
(ఆర్.సి.ఇ9 -106392/2025)

49/263- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలోని కబేళా డ్రైనేజీ పంపింగ్ స్టేషను ఇటీవల వచ్చిన కృష్ణానది మరియు బుడమేరు వరదల కారణముగా పూర్తిగా దెబ్బతినడం వలన డ్రైనేజీ పంపింగ్ స్టేషను పునర్నిర్మాణం చేయుట కొరకు స్థాయి సంఘం వారి ముందు ఉంచుటకు తయారు చేసిన ప్రియాంబులు.

ప్రస్తుతం ఉన్న కబేళా డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ నందు ఒక బావి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నీటిని సేకరించుట కొరకు మరియు రెండో బావి నందు డివిడి పంప్ సెట్‌ల ద్వారా డ్రైనేజీ నీటిని పంపింగ్ చేయుట కొరకు ఏర్పాటు చేయటమైనది. కానీ ఇటీవల వచ్చిన కృష్ణానది మరియు బుడమేరు వరదల కారణముగా డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ పూర్తిగా దెబ్బతిని కూలి పోవుటకు సిద్ధంగా నున్నది. కావున సంపుపై నిర్మాణం తొలగించి నూతన డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ నిర్మించవలసిన ఆవశ్యకత వున్నది.

ఈ ప్రక్రియలో భాగంగా, సంపుకు సమీపముగా నూతన నిర్మాణంను R.C.C స్ట్రక్చర్ తో చేపట్టుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయట మైనది. ఈ ప్రతిపాదనల ప్రకారం, నూతన డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ నిర్మాణమునకు సంబంధించి SoR 2025-2026 ప్రకారం రూ.36,30,000/- లకు అంచనాలు తయారు చేయడమైనది.

కావున, కబేళా డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ పునర్నిర్మాణం చేయుటకు తయారు చేసిన అంచనా మొత్తము రూ.36,30,000/-లకు పరిపాలన మంజూరు కొరకు మరియు ఈ పని ఖర్చును 2025-2026 రివైజ్డ్ బడ్జెట్ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు e-procurement ప్లాట్ ఫాం నుండి టెండర్ పిలుచుటకు అనుమతి కోరుచూ స్టాండింగ్ కమిటి వారి ఆమోదమునకు ఉంచడమైనది.
(ఆర్.సి.ఇ9-106393/2025)

50/264- విజయవాడ నగరపాలక సంస్థ ద్వారా అమలు చేయబడుచున్న వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకములు మరియు అభివృద్ధి కార్యక్రమముల గురించి, ప్రభుత్వము వారిచే చేపట్టబడుచున్న వివిధ అభివృద్ధి కార్యక్రమములు ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లను అనుసంధానము చేసుకోనుచూ, మీడియా ద్వారా ప్రజలకు సవివరముగా చేరవేయవలసిన ఆవశ్యకత ఉన్నందున, విజయవాడ నగరపాలక సంస్థ నందు పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ పోస్ట్ ఖాళీగా ఉన్నందున, ఆరు నెలలకు గాను కాంట్రాక్టు పద్ధతిపై పి.ఆర్.ఓ. గా పని చేయుటకు గాను, స్థాయి సంఘము వారి తీర్మానము నెం.SCR.No.SC/2023-2024/76, dt.21-07-2023 ప్రకారము శ్రీమతి రజియా షబీనా ను నెలకు రూ.40,000/-లు (అక్షరాలా నలుబది వేల రూపాయలు మాత్రమే అందు రూ.30,000/-లు జీతము నిమిత్తము + రూ.10,000/-లు

కన్వేయన్సు అలవెన్స్ నిమిత్తము) చొప్పున గౌరవ వేతనము చెల్లించుటకు అనుమతించటమైనది.

సదరు స్థాయీ సంఘం వారి తీర్మానము SCR No.SC/2023-2024/76, Dt.21-07-2023 ప్రకారము శ్రీమతి రజియా షబీనా ను పి.ఆర్.ఓ. గా కాంట్రాక్టు పద్ధతిపై ది.24-07-2023 నుండి ఆరు నెలలకు అనగా ది.23-01-2024 వరకు, మరల స్థాయీ సంఘం వారి తీర్మానము SCR No.SC/2023-2024/213, Dt.10-01-2024 ప్రకారము ది.24-01-2024 నుండి ఆరు నెలలకు అనగా ది.23-07-2024 వరకు మరల SCR No.SC/2024-2025/21, Dt.26-07-2024 ప్రకారము ది.24-07-2024 నుండి ఆరు నెలలకు అనగా ది.23-01-2025 వరకు మరల SCR No.SC/2024-2025/117, Dt.28-12-2024 ప్రకారము ది.24-01-2025 నుండి 12 నెలలకు అనగా ది.23-01-2026 వరకు పని చేయుటకు అనుమతించటమైనది.

శ్రీమతి రజియా షబీనా గారి అర్జీని పరిశీలించిన మీదట, శ్రీమతి రజియా షబీనా వారి సేవలు నగరపాలక సంస్థకు అవసరమైనందున, వారిని మరల 6 నెలల కాలము ది.24-01-2026 నుండి ది.23-07-2026 వరకు నెలకు రూ.40,000/-లు (అక్షరాలా నలుబది వేల రూపాయలు మాత్రమే అందు రూ.30,000/-లు జీతము నిమిత్తము + రూ.10,000/-లు కన్వేయన్సు అలవెన్స్ నిమిత్తము) కలిపి గౌరవ వేతనమును చెల్లించు పద్ధతిపై పొడిగించు విషయములో స్థాయీ సంఘం వారి అనుమతి కోరుచూ వ్రాసిన ఆఫీసు వారి సూచనను చదవడమైనది.
(Rc.C1-149354/09 – E.No.62067)

51/265- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గతములో 22 అర్బన్ హెల్త్ సెంటర్ లు కలవు. వాటిలో విధులు నిర్వహించుటకు గాను 26 ANMs ను పేపర్ నోటిఫికేషన్ ద్వారా కాంట్రాక్టు పద్ధతి పై ది.23-04-2002 నుండి నియమించడం జరిగినది. వారి వేతనములు VMC జనరల్ ఫండ్స్ నుండి చెల్లించడం జరిగినది.

ఆ తదుపరి 2004 సం. నుండి UNAID Project క్రింద సదరు 22 అర్బన్ హెల్త్ సెంటర్లను వాటి నిర్వహణ మరియు ANMs వేతనముల చెల్లింపు బాధ్యతలను NGO లకు అప్పగించడం జరిగినది. UNAID Project రూల్స్ ప్రకారము వేతనములను VMC జనరల్ ఫండ్స్ నుండి NGO ల ఖాతాకు చెల్లింపు చేయగా సదరు NGO వారు ANMs కు వేతనములను చెల్లించడం జరిగినది. ఆ UNAID Project పూర్తి అగుట వలన గవర్నమెంట్ వారి ఉత్తర్వుల ప్రకారము 22 అర్బన్ హెల్త్ సెంటర్ లలో 5 అర్బన్ హెల్త్ సెంటర్ లను DM&HO, Krishna, Machilipatnam వారికి అప్పగించడం జరిగినది.

ఆ మిగిలిన 17 అర్బన్ హెల్త్ సెంటర్ లను విజయవాడ నగరపాలక సంస్థ నిర్వహించడం జరిగినది. ప్రతీ సం.ము స్థాయీ సంఘం వారి అనుమతితో వీటిని కొనసాగించడం జరిగినది. సదరు 17 అర్బన్ హెల్త్ సెంటర్ ల నిర్వహణ NGO ల ద్వారా జరిగినది. అందులో పై చేసిన మెడికల్ స్టాఫ్ వేతనములను NGO ల ఖాతాకు చెల్లింపు చేయగా సదరు NGO వారు ANMs కు వేతనములను చెల్లించడం జరిగినది. ఈ పద్ధతి 24-07-2016 వరకు కొనసాగించడం జరిగినది.

ఆ తదుపరి గవర్నమెంట్ వారి ఉత్తర్వులు G.O.Ms.No.43, dt.03-04-2016 ప్రకారము మిగిలిన 17 అర్బన్ హెల్త్ సెంటర్ల మరియు వాటిలో పని చేస్తున్నటువంటి 26 ANMs ను DM&HO, Krishna, Machilipatnam వారికి అప్పగించడం జరిగినది. DM&HO, Krishna, Machilipatnam వారు సదరు 17 అర్బన్ హెల్త్ సెంటర్ల నిర్వహణను APOLO Health Services ద్వారా ది.25-07-2016 నుండి ది.30-09-2021 వరకు నిర్వహించి APOLO Health Services వారితో కాంట్రాక్టు పూర్తి అయినందున ది.01-10-2021 నుండి 26 ANMs ను విధుల నుండి నిలిపివేయబడినారు.

ఈ విధముగా విధుల నుండి నిలిపివేయబడిన వారిలో శ్రీమతి U.కజియా బాయి మరియు 12 మంది మొత్తము 13 మంది ANMs వారిని మరల విధుల లోకి తిరిగి తీసుకొనవలసినదిగా The Commissioner, Family Weflare, Vaidya Vidhana Parishad, Mangalagiri, The District

Medical & Health Officer, Krishna District and the Commissioner, VMC వారిపై గౌరవ హై కోర్ట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ నందు W.P.No.15346/2025 గా రిట్ పిటిషన్ దాఖలు చేసినారు.

అందుపై గౌరవ హై కోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారు ది.26-06-2025 న గల ఉత్తర్వులలో సదరు ANM ల యొక్క అర్జీని పరిశీలించి 4 వారాలలో నిర్ణయము తీసుకొనవలసినదిగా ఆదేశములు జారీ చేసినారు.

అలాగే, ఈ విధముగా విధుల నుండి నిలిపివేయబడిన వారిలో శ్రీమతి S..దుర్గా లక్ష్మి మరియు 3 మంది మొత్తము 4 మంది ANMs వారిని మరల విధుల్లోకి తిరిగి తీసుకొనవలసినదిగా The Commissioner Family Welfare, Vaidya Vidhana Parishad, Mangalagiri, The District Medical & Health Officer, Krishna District and The Commissioner, VMC వారిపై గౌరవ హై కోర్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నందు W.P.No.26373/2025 గా రిట్ పిటిషన్ దాఖలు చేసినారు.

అందుపై గౌరవ హై కోర్ట్ అఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారు ది.24-09-2025న గల ఉత్తర్వులలో W.P.No.24835/2022 ద్వారా గతములో 12 మంది ANM లను ఏ ప్రాతిపదికన తీసుకున్నారో అదేవిధంగా ఈ నలుగురు ANM లను కాంట్రాక్టు పద్ధతిపై 8 వారాల లోపు విధులలో తీసుకొనవలసినదిగా ఆదేశములు జారీ చేసినారు.

ఈ విషయమై గౌరవ గవర్నమెంట్ అడ్వకేట్ వారి అభిప్రాయము కోరగా ది.04-11-2025న గౌరవ గవర్నమెంట్ అడ్వకేట్ గారు వారి యొక్క అభిప్రాయము తెలుపుచూ W.P.No.24835/2022 నందు ఆంధ్రప్రదేశ్ హై కోర్ట్ వారి ఆదేశముల మేరకు ఇంతకుపూర్వమే 12 మంది ANM లను విధులకు తీసుకున్నందున అదేవిధముగా W.P.No.15346/2025 మరియు W.P.No.26373/2025 ద్వారా గౌరవ హై కోర్ట్ వారి ఆదేశముల ననుసరించి 16 మంది ANM లను ఆవశ్యకతను బట్టి విధుల లోకి తీసుకొనవలసినదిగా సూచించి యున్నారు.

కావున, సదరు గౌరవ హై కోర్ట్ వారి ఆదేశములకు అనుగుణముగా మొత్తము 17 మంది ANM లకు గాను 16 మంది మాత్రమే అర్జీలు దాఖలు చేసినందున W.P.No.15346/2025 మరియు W.P.No.26373/2025 ద్వారా గౌరవ హై కోర్ట్ వారి ఆదేశముల ప్రకారము మరియు గౌరవ గవర్నమెంట్ అడ్వకేట్ గారు వారి యొక్క సూచననలను అనుసరించి సదరు 16 మంది ANM లను నగరపాలక సంస్థ నందు గల 3 మెటర్నిటీ సెంటర్స్ లోను మరియు 12 ఆయుర్వేదిక్ డిస్పెన్సరీస్ లలో ఒక సం.ము కాలము పాటు నియమించుటకు గాను మరియు గవర్నమెంట్ వారి ఉత్తర్వులు G.O.Ms.No.64 HM & FW (G2), Dt.11-05-2023 నందు మంజూరు చేసిన విధముగా నెలకి ఒక్కొక్కరికి రూ.23,339/-లు చెల్లించు పద్ధతిపై మరియు అందుకు అగు వ్యయము నెలకి రూ.3,73,424/-లు సం.మునకు రూ.44,81,088/-లు మంజూరు చేయుటకు గాను సదరు ఖర్చును విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించు విషయములో తగు నిర్ణయము తీసుకొనుటకు గాను స్థాయి సంఘం వారి ఆమోదము కోరుతున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.F1-117372/2025)

52/266- విజయవాడ నగరపాలక సంస్థ నందు డా.కె.యల్. రావు హెడ్ వాటర్ వర్క్స్ మరియు సర్కిల్-1 పరిధిలోని రిజర్వాయర్లు, డైరెక్ట్ సప్లై లైన్స్ మరియు బూస్టర్ పంప్ సెట్లు దగ్గర SCADA సిస్టం M/s ఎక్స్టానిక్స్ సిస్టం (ప్రైవేటు) లిమిటెడ్, విజయవాడ వారిచే ప్రస్తుతం నిర్వహించుట జరుగుచున్నది. వారి నిర్వహణ కాల పరిమితి ది.31-10-2025 తో ముగిసియున్నది. కావున సదరు SCADA సిస్టం నిర్వహణను కొనసాగించవలసిన ఆవశ్యకత వున్నది.

సదరు మంచి నీటి సరఫరాలో వాటర్ SCADA సిస్టం మన రాష్ట్రము లోనే మొదటగా విజయవాడ నగరపాలక సంస్థలో ఏర్పాటు చేసి విజయవంతముగా 2010వ సంవత్సరము నుండి వాటర్ SCADA సిస్టం కొనసాగుచున్నది. ఈ పద్ధతి వలన హెడ్ వాటర్ వర్క్స్ లోని కంట్రోల్ రూమ్ నుండి ఆన్ లైన్ ద్వారా M/s ఎక్స్టానిక్స్ సిస్టం (ప్రైవేటు) లిమిటెడ్, విజయవాడ వారిచే ప్రస్తుతం నిర్వహించబడుచున్న హెడ్ వాటర్ వర్క్స్ నందు గల ఐదు ఫిల్టరేషన్ ప్లాంట్స్ (5 యం.జి.డి. (పాతది), 5 యం.జి.డి. (క్రొత్తది), 8 యం.జి.డి., 11 యం.జి.డి. మరియు

16 యం.జి.డి.) మరియు సర్కిల్-1 పరిధిలోని రిజర్వాయర్లు, డైరెక్ట్ సప్లై లైన్స్ మరియు బూస్టర్ పంప్ సెట్స్ కు సంబంధించిన మంచి నీటి సరఫరాను పర్యవేక్షించుటకు, మంచి నీటి వృధాను నివారించుటకు వీలు కలుగుచున్నది. విపత్తు సమయములో మంచి నీటి సరఫరా నిర్వహణకు ఈ పద్ధతి చాలా ఉపయోగపడుచున్నది. కావున వాటర్ SCADA సిస్టం నిర్వహణను కొనసాగించవలసిన ఆవశ్యకత వున్నది.

సదరు SCADA సిస్టంను 12 నెలల కాలమునకు అనగా ది.01.12.2025 నుండి 30.11.2026 వరకు నిర్వహించుటకు నిర్వహణ చార్జీల నిమిత్తము తయారు చేసిన అంచనా మొత్తము రూ.47,23,000/- లకు పరిపాలన మంజూరు చేయుటకు మరియు ఈ పని ఖర్చు 2025-2026 బడ్జెట్ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు మరియు e-procurement ప్లాట్ ఫాం నుండి టెండర్ పిలుచుటకు అనుమతి కోరుచు స్టాండింగ్ కమిటి వారి ఆమోదమునకు ముందుంచడమైనది.
(ఆర్.సి.ఇ6-120276 / 2025)

53/267- విజయవాడ నగరపాలక సంస్థ నందు 46 యం.ఎల్.డి ప్లాంట్ గంగిరెద్దుల దిబ్బ, 10 యం.జి.డి ప్లాంట్ రామలింగేశ్వర నగర్ మరియు సర్కిల్-2 మరియు సర్కిల్-3 పరిధిలోని రిజర్వాయర్లు, డైరెక్ట్ సప్లై లైన్స్ మరియు బూస్టర్ పంప్ సెట్లు దగ్గర SCADA సిస్టం M/s ఎ్రస్టానిక్స్ సిస్టం (ప్రైవేటు) లిమిటెడ్, విజయవాడ వారిచే ప్రస్తుతం నిర్వహించుట జరుగుచున్నది. వారి నిర్వహణ కాల పరిమితి ది.31-10-2025 తో ముగిసియున్నది. కావున సదరు SCADA సిస్టం నిర్వహణను కొనసాగించవలసిన ఆవశ్యకత వున్నది.

సదరు మంచి నీటి సరఫరాలో వాటర్ SCADA సిస్టం మన రాష్ట్రము లోనే మొదటగా విజయవాడ నగరపాలక సంస్థలో ఏర్పాటు చేసి విజయవంతముగా 2010వ సంవత్సరము నుండి వాటర్ SCADA సిస్టం కొనసాగుచున్నది. ఈ పద్ధతి వలన హెడ్ వాటర్ వర్క్స్ లోని కంట్రోల్ రూమ్ నుండి ఆన్ లైన్ ద్వారా M/s ఎ్రస్టానిక్స్ సిస్టం (ప్రైవేటు) లిమిటెడ్, విజయవాడ వారిచే ప్రస్తుతం నిర్వహించబడుచున్న 46 యం.ఎల్.డి ప్లాంట్ గంగిరెద్దుల దిబ్బ, 10 యం.జి.డి ప్లాంట్ రామలింగేశ్వర నగర్ మరియు సర్కిల్-2 మరియు సర్కిల్-3 పరిధిలోని రిజర్వాయర్లు, డైరెక్ట్ సప్లై లైన్స్ మరియు బూస్టర్ పంప్ సెట్స్ కు సంబంధించిన మంచి నీటి సరఫరాను పర్యవేక్షించుటకు, మంచి నీటి వృధాను నివారించుటకు వీలు కలుగుచున్నది. విపత్తు సమయములో మంచి నీటి సరఫరా నిర్వహణకు ఈ పద్ధతి చాలా ఉపయోగపడుచున్నది. కావున వాటర్ SCADA సిస్టం నిర్వహణను కొనసాగించవలసిన ఆవశ్యకత వున్నది.

సదరు SCADA సిస్టంను 12 నెలల కాలమునకు అనగా ది.01.12.2025 నుండి 30.11.2026 వరకు నిర్వహించుటకు నిర్వహణ చార్జీల నిమిత్తము తయారు చేసిన అంచనా మొత్తము రూ.44,78,000/- లకు పరిపాలన మంజూరు చేయుటకు మరియు ఈ పని ఖర్చు 2025-2026 బడ్జెట్ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు మరియు e-procurement ప్లాట్ ఫాం నుండి టెండర్ పిలుచుటకు అనుమతి కోరుచూ స్టాండింగ్ కమిటి వారి ఆమోదమునకు ముందుంచడమైనది.
(ఆర్.సి.ఇ6- 120275 / 2025)

54/268- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలోని 46వ డివిజన్‌లో SAS College వెనుక కొండ ప్రాంతం లో డోర్ నెం. 4-36-37 to 4-36-37C, వద్ద ఉన్న రిటైనింగ్ వాల్ ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా తీవ్రంగా దెబ్బతింది. దీని వల్ల స్థానిక నివాసితులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజల భద్రత మరియు సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని, 4-36-37 నుండి 4-36-37C వరకు కొత్తగా రిటైనింగ్ వాల్ మరియు సి.సి రోడ్ మరియు సైడ్ డ్రైన్ నిర్మించవలసినదిగా స్థానిక మేయర్ గారు వినతిని చేశారు.

ఈ మేరకు, మేయర్ గారి సూచనల ప్రకారం సంబంధిత పనుల కొరకు అంచనాలు సిద్ధం చేయగా, SSR 2024-25 రేట్ల ఆధారంగా ఈ పనుల ఖర్చు మొత్తం రూ.45.90 లక్షలు వచ్చియున్నది.

| S.No. | Name of the work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలోని 46వ డివిజన్‌లో SAS college వెనుక కొండ ప్రాంతం లో డోర్ నెం.4-36-37 to 4-36-37C, వరకు కొత్త రిటైనింగ్ వాల్ నిర్మాణం మరియు సి.సి రోడ్ మరియు సైడ్ డ్రైన్ చేయుటకు.<br>రిటైనింగ్ వాల్ పొడవు = 25.00m,<br>ఎత్తు=9.00m.<br>సి సి రోడ్ పొడవు *వెడల్పు = 56 *2.5 | 45.90 |
| | మొత్తము | 45.90 |

సదరు ఖర్చును అనగా రూ.45.90 లక్షలు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల బడ్జెట్ నందు ఖర్చు చేయుటకు అనుమతి కోరుతూ స్థాయి సంఘం వారి ముందుంచటమైనది.
(Rc.E6-118801/2025)

55/269- విజయవాడ నగరపాలక సంస్థ సంబంధించిన జనరల్ మరియు విద్య మొదలగు పద్దుల యొక్క ది.01-10-2025 నుండి ది.31-10-2025వ తేదీ వరకు ముగియు కాలమునకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘం వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపరచడమైనది.
[Rc.E.O.A. No.1/96 (B2)]

సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
స్థాయీ సంఘ ఛైర్ పర్సన్ మరియు మేయరు గారికి,
స్థాయీ సంఘ సభ్యులకు.

నకలు: డిప్యూటీ మేయరు గార్లకు,
,, ఫ్లోర్ లీడర్ గార్లకు,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, అందరు అధికారులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,
,, కమీషనరు గారి శేబులునకు,
,, నోటీసు బోర్డునకు.

పుర పరిపాలనా శాఖ

నుండి:
శ్రీ కె.ప్రభుదాస్,
సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
గౌరవనీయులైన స్థాయీ సంఘ చైర్ పర్సన్
మరియు మేయరు గారికి
మరియు స్థాయీ సంఘ సభ్యులకు,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

**ఆర్ సి. ఎమ్3-108634/2021, తేది: 18 -12-2025**

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – స్థాయీ సంఘ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.29-11-2025 శనివారం సాయంత్రం గం.04-00 లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,
18/12/25
సెక్రటరీ i/c.

నకలు: గౌ. డిప్యూటీ మేయర్ గార్లకు,
అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు,
" కమీషనరు గారి టేబుల్ నకు.

18/12/25
18.12.25

**ది.29-11-2025న జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు**

| | |
|---|---|
| 1 / 215 | ధృవీకరించడమైనది. |
| 2 / 216 | ఆమోదించడమైనది. |
| 3 / 217 | ఆమోదించడమైనది. |
| 4 / 218 | ఆమోదించడమైనది. |
| 5 / 219 | సింగిల్ బిడ్డర్ టెండరు దాఖలు చేసినందువల్ల తిరస్కరించి ఇకముందు కనీసం ఇద్దరు బిడ్డర్లు టెండర్లు దాఖలు చేసినవి మాత్రమే స్థాయీ సంఘం ఆమోదం కొరకు సమర్పించవలసినదిగా తీర్మానించడమైనది. |
| 6 / 220 | తిరస్కరించడమైనది. |
| 7 / 221 | ర్యాటిఫై చేయడమైనది. |
| 8 / 222 | ర్యాటిఫై చేయడమైనది. |
| 9 / 223 | ఆమోదించడమైనది. |
| 10 / 224 | ఆమోదించడమైనది. |
| 11 / 225 | ఆమోదించడమైనది. |
| 12 / 226 | వాయిదా వేయడమైనది. |

| | |
|---|---|
| 13 / 227 | ఆమోదించడమైనది. |
| 14 / 228 | ఆమోదించడమైనది. |
| 15 / 229 | ఆమోదించడమైనది. |
| 16 / 230 | ఆమోదించడమైనది. |
| 17 / 231 | ఆమోదించడమైనది. |
| 18 / 232 | ఆమోదించడమైనది. |
| 19 / 233 | ఆమోదించడమైనది. |
| 20 / 234 | ఆమోదించడమైనది. |
| 21 / 235 | ఆమోదించడమైనది. |
| 22 / 236 | ఆమోదించడమైనది. |
| 23 / 237 | ఆమోదించడమైనది. |
| 24 / 238 | ఆమోదించడమైనది. |
| 25 / 239 | ఆమోదించడమైనది. |
| 26 / 240 | ఆమోదించడమైనది. |
| 27 / 241 | ఆమోదించడమైనది. |
| 28 / 242 | ఆమోదించడమైనది. |
| 29 / 243 | ఆమోదించడమైనది. |
| 30 / 244 | ఆమోదించడమైనది. |
| 31 / 245 | ర్యాటిఫై చేయడమైనది. |
| 32 / 246 | ర్యాటిఫై చేయడమైనది. |
| 33 / 247 | ర్యాటిఫై చేయడమైనది. |
| 34 / 248 | ర్యాటిఫై చేయడమైనది. |
| 35 / 249 | ర్యాటిఫై చేయడమైనది. |
| 36 / 250 | ర్యాటిఫై చేయడమైనది. |
| 37 / 251 | ఆమోదించడమైనది. |
| 38 / 252 | ఆమోదించడమైనది. |
| 39 / 253 | ఆమోదించడమైనది. |
| 40 / 254 | ఆమోదించడమైనది. |
| 41 / 255 | ఆమోదించడమైనది. |
| 42 / 256 | తిరస్కరించడమైనది. |
| 43 / 257 | ఆమోదించడమైనది. |
| 44 / 258 | ఆమోదించడమైనది. |
| 45 / 259 | ఆమోదించడమైనది. |
| 46 / 260 | ఈ అంశములో లీజు తేది ది.03-01-2026 నుండి ది.02-01-2027 వరకు గల లీజు కాలమునకు బదులుగా ది.09-12-2025 నుండి ది.08-12-2026 వరకు గల లీజు కాలమును సవరణ చేసి పరిగణన లోనికి తీసుకొనుచూ అంశమును ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 47 / 261 | ఆమోదించడమైనది. |
| 48 / 262 | ఆమోదించడమైనది. |
| 49 / 263 | ఆమోదించడమైనది. |
| 50 / 264 | ఆమోదించడమైనది. |
| 51 / 265 | ఆమోదించడమైనది. |
| 52 / 266 | ఆమోదించడమైనది. |
| 53 / 267 | ఆమోదించడమైనది. |
| 54 / 268 | ఆమోదించడమైనది. |
| 55 / 269 | రికార్డు చేయడమైనది. |

సం./-రాయన భాగ్యలక్ష్మి,
స్థాయీ సంఘ చైర్ పర్సన్ మరియు మేయర్,
విజయవాడ నగరపాలక సంస్థ,

//నకలు//

18/12/25

సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ.

18/12/25

ఎజెండా లోని 55|269 వ అంశమునకు అనుబంధం:

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.01-10-2025 నుండి 31-10-2025 వ తేది వరకు జమ ఖర్చు వివరములు (1)

| వ. నెం. | వివరములు | 01-10-2025 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 31-10-2025 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 1 | **జనరల్ ఫండ్స్** | | | | | |
| a | జనరల్ ఫండ్స్ (Bank Accounts) | 2,96,71,550 | 8,27,01,066 | 11,23,72,616 | 9,63,78,122 | 1,59,94,494 |
| b | విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ పి.డి. అకౌంట్ (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ఖాతా) | 22,86,18,524 | 9,31,16,103 | 32,17,34,627 | 13,22,01,752 | 18,95,32,875 |
| 2 | పి. ఎఫ్. అక్కౌంట్ (PF Account) | 0 | 0 | 0 | 0 | 0 |
| 3 | అమృత్ పధకము | 0 | 0 | 0 | 0 | 0 |
| 4 | 14 వ ఆర్థిక సంఘము (14th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 5,61,41,050 | 0 | 5,61,41,050 | 0 | 5,61,41,050 |
| 5 | 15 వ ఆర్థిక సంఘము (15th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 196,86,87,341 | 0 | 196,86,87,341 | 0 | 196,86,87,341 |
| 6 | **ఇతర ఫండ్స్** | | | | | |
| 1 | జక్కంపూడి లే అవుట్ (Jakkampudi Layout) | 4,60,993 | 0 | 4,60,993 | 0 | 4,60,993 |
| 2 | జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం (JnNURM) | 3,72,798 | 0 | 3,72,798 | 0 | 3,72,798 |
| 3 | ఎస్.బి.ఐ.( జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం ) హౌసింగ్ లోన్ | 14,93,655 | 0 | 14,93,655 | 0 | 14,93,655 |
| 4 | యం.పి.గ్రాంట్ ఫండ్స్ (M.P. Grants 17th Loke Sabha) | 2,58,371 | 0 | 2,58,371 | 0 | 2,58,371 |
| 5 | ఎస్.జె.ఎస్.ఆర్.వై.ఫండ్స్ (SJSRY) | 12,65,110 | 0 | 12,65,110 | 0 | 12,65,110 |
| 6 | రే (RAY) | 8,60,591 | 0 | 8,60,591 | 0 | 8,60,591 |
| 7 | ఎ సి డి పి / ఎస్ డి ఎఫ్ (ACDP/SDF) | 32,56,723 | 0 | 32,56,723 | 0 | 32,56,723 |
| 8 | రోడ్డు గ్రాంట్ (Road Grant)/ ఎయిర్ పోర్ట్ కారిడార్ బి.పి.ఎస్ ఫండ్స్ | 16,06,651 | 0 | 16,06,651 | 0 | 16,06,651 |
| 9 | స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ (SFC) మరియు కనకదుర్గ ఫ్లైవోవర్ నిర్మాణమునకు సంబంధించిన వాటర్ వర్క్స్ మరియు జంక్షన్ ల అభివృద్ధి నిమిత్తం | 49,082 | 0 | 49,082 | 0 | 49,082 |
| 10 | లబ్ధిదారుల వాటా (జె.ఎన్. ఎన్. యు. ఆర్ .యం) | 1,24,751 | 0 | 1,24,751 | 0 | 1,24,751 |
| 11 | జాతీయ పట్టణ జీవనోపాధి పథకము (NULM) | 17,42,569 | 0 | 17,42,569 | 0 | 17,42,569 |
| 12 | జాతీయ మత్స్య అభివృద్ధి నిధులు (NFDB) | 2,42,482 | 0 | 2,42,482 | 0 | 2,42,482 |
| 13 | సోలార్ పవర్ ప్యాక్ (Solar Power Pack) | 31,313 | 0 | 31,313 | 0 | 31,313 |
| 14 | ఇరిగేషన్ ప్రాజెక్టు (Irrigation Project) | 8,585 | 0 | 8,585 | 0 | 8,585 |
| 15 | కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణములో నష్టపోయిన వారికి నష్ట పరిహారము | 39,34,523 | 0 | 39,34,523 | 0 | 39,34,523 |
| 16 | యం పి ఫండ్స్ (M.P.Grant) | 23,83,807 | 0 | 23,83,807 | 0 | 23,83,807 |

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.01-10-2025 నుండి 31-10-2025 వ తేది వరకు జమ ఖర్చు వివరములు (2)

| వ. నెం. | వివరములు | 01-10-2025 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 31-10-2025 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 17 | సి యస్ ఆర్ ఫండ్స్ (CSR) | 11,65,126 | 0 | 11,65,126 | 0 | 11,65,126 |
| 18 | యన్ యు హెచ్ యం అక్కౌంట్ (NUHM) | 13,17,705 | 0 | 13,17,705 | 0 | 13,17,705 |
| 19 | స్వచ్ఛాంధ్ర ఫండ్స్ (Swatchandhra Funds) | 31,881 | 0 | 31,881 | 0 | 31,881 |
| 20 | కృష్ణా పుష్కరం -2016 నిధులు | 12,10,188 | 0 | 12,10,188 | 0 | 12,10,188 |
| 21 | షెడ్యూల్డ్ క్యాస్ట్ సబ్ ప్లాన్ గ్రాంట్ (SCSP) | 3,31,732 | 0 | 3,31,732 | 0 | 3,31,732 |
| 22 | వీధి దీపాల తరలింపు నిమిత్తం మెట్రో నిధులు | 50,60,788 | 0 | 50,60,788 | 0 | 50,60,788 |
| 23 | ట్రైబల్ సబ్ ప్లాన్ గ్రాంట్ (TSP) | 1,72,670 | 0 | 1,72,670 | 0 | 1,72,670 |
| 24 | దుర్గగుడి అభివృద్ధి నిధులు (దసరా మెయిన్ టెన్స్) | 27,03,143 | 0 | 27,03,143 | 0 | 27,03,143 |

| 01-10-2025 నుండి 31-10-2025 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక | | |
|---|---|---|
| వ.నెం. | జమలు | మొత్తం (రూ.) |
| 1 | పన్నులు | 8,59,05,308 |
| 2 | ఇతర పన్నులు | 3,27,96,875 |
| 5 | ఇతరములు | 5,71,14,986 |
| | **మొత్తం** | **17,58,17,169** |
| | **ఖర్చులు** | |
| 1 | కాంట్రాక్టర్లకు చెల్లింపులు | 3,10,37,665 |
| 2 | కాంట్రాక్టు లేబరుకు చెల్లింపులు | 34,17,359 |
| 3 | గౌరవనీయ మేయర్, డిప్యూటీ మేయర్, కార్పోరేటర్లు మరియు కో ఆప్టేడ్ మెంబర్ల గౌరవ వేతనములు మరియు కన్వేయన్స్ ఎలవెన్స్ | 4,44,300 |
| 4 | జీత భత్యములు | 53,26,036 |
| 5 | ఇ.ఎస్.ఐ మరియు ఇ.పి.ఫ్ చెల్లింపులు | 31,65,310 |
| 6 | జి ఎస్ టి చెల్లింపులు | 81,47,185 |
| 7 | ఇన్ కం టాక్స్ చెల్లింపులు | 28,19,296 |
| 8 | వాహనముల అద్దె చెల్లింపులు | 17,96,150 |
| 9 | వాయిస్ సెక్షన్ "సీ" బిల్లులు | 21,22,576 |
| 10 | వెహికల్ డిపో "సీ" బిల్లులు | 22,04,941 |
| 11 | పి. అర్.ఓ. గౌరవ వేతనము | 39,700 |
| 12 | CLAP వెహికల్స్ కి చెల్లింపులు | 2,19,77,857 |
| 13 | హెల్త్ సెక్షన్ "సీ" బిల్లులు | 3,47,000 |
| 14 | లీగల్ సెల్ "సీ" బిల్లులు | 1,41,956 |
| 15 | ఇంజనీరింగ్ సెక్షన్ "సీ" బిల్లులు | 25,00,000 |
| 16 | ఎస్టేట్ సెక్షన్ "సీ" బిల్లులు | 31,07,998 |
| 17 | పి. అర్.ఓ. సెక్షన్ "సీ" బిల్లులు | 2,31,960 |
| 18 | హార్టికల్చర్ సెక్షన్ "సీ" బిల్లులు | 12,000 |
| 19 | సెక్రటరి సెల్ "సీ" బిల్లులు | 20,007 |
| 20 | సి.సెక్షన్ "సీ" బిల్లులు | 2,15,000 |
| 21 | ఎలిమెంటరీ / సెకండరీ స్కూల్ కంటింజెంట్ స్టాఫ్ వేతనములు | 3,10,610 |
| 22 | స్టేషనరీ మరియు ప్రింటింగ్ | 10,000 |
| 23 | పోస్టల్ చార్జీలు | 9,000 |
| 24 | టెలిఫోన్ బిల్లులు | 2,64,105 |
| 25 | CPS ఎంప్లాయిస్ షేర్ | 92,680 |
| 26 | కన్సల్టెన్సీ చార్జీలు | 7,52,227 |
| 27 | వార్డు సెక్రటేరియట్స్ కార్యాలయ భవనముల అద్దెలు | 13,65,204 |
| 28 | ఎస్.బి.ఐ లోన్ చెల్లింపులు | 45,00,000 |
| | **మొత్తము** | **9,63,78,122** |

4

విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ (ట్రెజరీ - సి.ఎఫ్.ఎం.ఎస్) పి.డి. అకౌంట్ నెం.84480010201020010O1VN ద్వారా చెల్లింపునకు సి.ఎఫ్.ఎం.ఎస్. ల ది. 01-10-2025 నుండి 31-10-2025 వరకు పంపబడిన బిల్లుల వివరములు

| వ.నెం. | వివరములు | మొత్తం (రూ.) |
|---|---|---|
| 1 | కంటిన్యూజెంట్ బిల్లలు చెల్లింపులు | 49,16,729 |
| 2 | ఎ పి సి ఓ ఎస్ ద్వారా వేతనములు | 10,18,85,331 |
| 3 | హెచ్ ఎస్ డి ఆయిల్ చెల్లింపులు | 2,53,99,692 |
| | **మొత్తము** | **13,22,01,752** |

సం./- ఎస్.ఎన్.చక్రవర్తి,
ఎగ్జామినర్ ఆఫ్ ఎకౌంట్స్,
విజయవాడ నగరపాలక సంస్థ.

// నకలు //

27/11/25
సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ.

5/7

27/11/25
3

27.11.25
5